ప్రజాశక్తి

శనివారం 3 డిసెంబర్ 2022 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

నయీం అనుచరుడు

మళ్లీ చంచల్‌గూడ జైలుకు..

- మన్నం ప్రసాద్ హత్య కేసులో మొత్తం ఐదుగురు నిందితులు
- ఇప్పటికే ఇద్దరు మృతి
- ముగ్గురం బతికున్నాం..
- జ్యుడీషియల్ కస్టడీలో శేషయ్య వెల్లడి

ప్రజాశక్తి-శింగరాయకొండ

గ్యాంగ్‌స్టర్ నయీమ్ అనుచరుడు ముద్దనూరి శేషన్న అలియాస్ పెద్దన్న మళ్లీ హైదరాబాద్ చంచల్‌గూడ జైలుకు పోయారు. 2005 సెప్టెంబర్ 10న శింగరాయకొండలో కోపరేటివ్ బ్యాంకులో ఉద్యోగం చేస్తున్న మనం ప్రసాద్‌ను 'నల్లమల నల్లత్రాచు' పేరుతో నయీమ్ గ్యాంగ్ సుమోలో వచ్చి.. కత్తులతో దాడి చేసి హత్య చేశారు. నయీమ్ ఎన్‌కౌంటర్‌తో శేషయ్య తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో తాను హత్యలు చేశానని హైదరాబాద్‌లో లొంగిపోయారు. చంచల్‌గూడా జైల్లో ఉన్న అతడిని శింగరాయకొండ పోలీసులు కందుకూరు కోర్టు ద్వారా జ్యుడీషియల్ కస్టడీకి మూడు రోజుల క్రితం తీసుకొని.. శింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్ ఆధ్వర్యంలో విచారించారు. ఈ విచారణలో శేషయ్య మన్నం ప్రసాద్ హత్యకు గల కారణాలు.. ఆ హత్యలో పాల్గొన్న వారి సంఖ్య గురించి పోలీసులకు వివరించినట్లు తెలుస్తోంది. మన్నం ప్రసాద్‌ను హత్య చేయమని చెప్పింది గ్యాంగ్‌స్టార్ నయీమ్ అని, ఈ హత్యలో తాను నయీమ్‌తో సహా మొత్తం ఐదుగురు పాల్గొన్నారని, వారిలో ఇద్దరు ఇప్పటికే చనిపోయారన్నారు. చనిపోయిన వారిలో ఒకరు నయీం కాగా మరొకరు నయీమ్ బావమరిది చీకటి విజయ్‌కుమార్ అని తెలిపారు. చీకటి విజయ్‌కుమార్ 2011లో హత్యకు గురయ్యారని, నయీమ్ ఎన్‌కౌంటర్‌లో చనిపోయారని పేర్కొన్నారు. మిగతా ముగ్గురిలో తాను, మరో ఇద్దరైన నల్గొండ జిల్లాకు చెందిన గుంట యాదగిరి, గుంట సత్యనారాయణ అని వివరించారు. వీరిద్దరూ నల్గొండ జిల్లాలో ఉన్నారని పోలీసులకు సమాచారం

▶ 2లో

లైసెన్స్ ఉంది..కార్డు ఏదీ?

- డ్రైవింగ్ లైసెన్స్ కార్డు, ఆర్‌సి పుస్తకాల కోసం 15 నెలలుగా ఎదురుచూపులు
- జరిమానాలతో వాహనచోదకుల, యజమానుల బెంబేలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ద్విచక్ర వాహనం లేదా కారు నడిపేందుకు మోటారు వాహన లైసెన్సు తప్పనిసరి. వాహనదారులు తగిన రుసుం చెల్లించి.. రవాణా శాఖ అధికారులు పెట్టిన పరీక్షల్లో నెగ్గి.. లైసెన్స్ పొందినప్పటికీ.. కార్డు మాత్రం రావడం లేదు. లైసెన్సు ఉన్నా.. కార్డుల్లేక సుమారు 15 నెలల నుంచి లైసెన్స్‌దారులు ఇబ్బందులు పడుతున్నారు. తనిఖీల్లో లైసెన్స్ ఉన్నా.. కార్డులు చూపించలేకపోవడంతో పోలీసులు జరిమానా విధిస్తున్న పరిస్థితి. లైసెన్సు కార్డులతో పాటు ఆర్‌సిల బుక్కులదీ కూడా ఇదే సమస్య.

వాహనచోదకులు లైసెన్సులు పొందినప్పటికీ గత 15 నెలలుగా గుర్తింపుకార్డుల జారీ నిలిచిపోవడంతో వాహనదారులు, లైసెన్స్‌దారులు తీవ్రస్థాయిలో ఇబ్బందులు పడుతున్నారు. గత ఏడాది సెప్టెంబర్ నుంచి వాహనాల రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్(ఆర్‌సి) కార్డులు, డ్రైవింగ్ లైసెన్సు కార్డుల జారీ నిలిచిపోయింది. రవాణా శాఖ అధికారులు తాత్కాలికంగా సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలు మాత్రమే ఇస్తూ వచ్చారు. సదరు అధికారిక లైసెన్సు కార్డులు కాకుండా ఒట్టి పత్రాలు జిల్లాల వరకు పనికి వస్తున్నాయి కానీ ఇతర జిల్లాల్లో లైసెన్సు కార్డు లేదంటూ జరిమానాలు వేస్తున్నారు. వాహనదారులు వేరే రాష్ట్రాలకు వెళితే అక్కడ పలు రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారు. రూ.లక్షలు పెట్టి కార్లు కొన్న యజమానులు ఇతర రాష్ట్రాలకు వెళ్లాలంటే జంకుతున్న పరిస్థితి ఉంది. లైసెన్సు కార్డు, ఆర్‌సి బుక్ లేకపోతే ఇతర రాష్ట్రాల్లో భారీ జరిమానాలు వేస్తున్నారు. ఈ సమస్య ఒక్క మన రాష్ట్రంలోనే ఉంది. ఈ ఆర్‌సి పుస్తకాలు, గుర్తింపు కార్డులు రాష్ట్ర కార్యాలయం నుంచి రావలసి ఉంది. కానీ కార్డులు సరఫరా చేసే ఏజెన్సీకి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన బకాయిలు విడుదల చెయ్యని కారణంగా వారు ఆర్‌సి పుస్తకాలు, లైసెన్సు కార్డుల జారీ నిలిపి వేసినట్లు తెలిసింది. కేంద్ర ప్రభుత్వం నూత నంగా ఈ ఏడాది మార్చి నుంచి పరివాహన్ వెబ్‌సైట్‌ను దేశవ్యాప్తంగా అమలులోకి తెచ్చింది. సాంకేతికంగా ఎలాంటి పొరపాట్లు లేకుండా చూసేందుకు కోసం ఈ వెబ్‌సైట్ తెచ్చారు. పరివాహన్, సారథి సాఫ్ట్‌వేర్‌ల ద్వారా వాహనాల ఫిట్‌నెస్ ధృవపత్రాల దర ఖాస్తులు, పర్మిట్‌లు ఇవ్వడం, రిజిస్ట్రేషన్లు చెయ్యడం జరుగుతున్నాయి. కార్డుల జారీ మాత్రం నిలిచిపోయింది. ఇలా బాపట్ల జిల్లాలో పాత ఎపి ఆర్‌టిఎ సిటిజన్ ద్వారా రావలసిన సుమారు 50 వేల లైసెన్సు కార్డులు, నూతన వెబ్‌సైట్ ద్వారా రావలసిన మరో 40 వేల లైసెన్సు కార్డుల జారీ నిలిచిపోయింది. ఈ కారణంగా పక్క రాష్ట్రాలకు వాహనంతో వెళ్ళే పరిస్థితి లేకపోయింది. పొరపాటు న వెళితే భారీ జరిమానాలు తప్పవు. ప్రధానంగా ఇతర దేశాలకు వెళ్లేవారు అక్కడ డ్రైవింగ్ లైసెన్సు పొందడం చాలా కష్టం కనుక ఇక్కడే డ్రైవింగ్ లైసెన్సు కార్డు పొంది వెళుతున్నారు. అలాంటి వారు వందల సంఖ్యలో లైసెన్సు కార్డు కోసం వేచి ఉన్న పరిస్థితి. వాహన చోదకులు 15 నెలలుగా ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం, ఉన్నతాధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప సమస్య పరిష్కారం కోసం తీసుకుంటున్న చర్యలు శూన్యం. మూడు నెలలుగా ఇదిగో డ్రైవింగ్ లైసెన్సు కార్డులు, ఆర్‌సి పుస్తకాలు వస్తున్నాయి.. అంటున్నారే తప్ప అవి వచ్చిందీ లేదు.. ఇచ్చిందీ లేదు.

కొత్త ఆందోళనకు

'తెలుగుదేశం' శ్రీకారం

- 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..' పేరుతో కార్యక్రమాలు
- వార్డుల్లో పర్యటిస్తున్న దామచర్ల జనార్దన్
- అద్దంకిలో ఇసుక తవ్వకాలను అడ్డుకున్న ఎమ్మెల్యే గొట్టిపాటి
- వెలుగొండ ప్రాజెక్టు వద్ద వైపాలెం ఇన్‌ఛార్జి ఎరిక్షన్ నిరసన

అద్దంకి, గుండ్లకమ్మ నదిలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ప్రాంతాలను పరిశీలిస్తున్న శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

నిన్నటివరకూ 'బాదుడే బాదుడు' పేరుతో పాలకపక్షానికి పోటీగా కార్యక్రమాలు చేపట్టిన ప్రతిపక్ష తెలుగుదేశం ఇప్పుడు కొత్త తరహా ఆందోళనకు శ్రీకారం చుట్టింది. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం నాడు జిల్లాలో పలుచోట్ల 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..' పేరుతో కొత్త ఆందోళన ప్రారంభించారు. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిలు, కార్యకర్తలు, పెద్దఎత్తున కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాల పైనే దృష్టి సారించారు. ప్రజలపై వేసే భారాలపైనా ధ్వజమెత్తుతున్నారు. రానున్న ఎన్నికలకు సమాయత్తంగా ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయనే చర్చ సాగుతోంది.

జిల్లాఅంతటా తెలుగుదేశం నేతలు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. శుక్రవారం నాడు ఒంగోలులో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్ధన్ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. పోతురాజుకాలువ సమీపంలో ఉండే బలరాం కాలనీలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. వార్డుల్లో పర్యటిస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికీ తిరిగి మహిళలతో మాట్లాడారు. ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించారు. తమ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను గుర్తు చేశారు. ప్రజలను అన్ని రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నందునే 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి..' అనే పేరుతో ఆందోళన చేపట్టామన్నారు. బాపట్ల జిల్లా, అద్దంకి నియోజకవర్గంలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ కూడా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గుండ్లకమ్మ నదిలో అక్రమంగా ఇసుక తవ్వుతున్న జేసీబీని అడ్డుకున్నారు. పార్టీ నేతలు, రైతులు, కార్యకర్తలతో కలిసి గుండ్లకమ్మ నదిలో ఇసుక తవ్వకాలను పరిశీలించారు. గుండ్లకమ్మ తీరంలో అనుమతికి మించి ఇసుక అక్రమ తవ్వకాలు జరిగాయని ఆరోపించారు. వైసిపి నేతలు ఇసుక మాఫియాతో రెచ్చిపోతున్నారని ధ్వజమెత్తారు. ఇసుక తవ్వకాలతో వైసిపి నేతలు

▶ 2లో

తమాషా చేస్తున్నారా?

- మండలాలలో జరిగే పనుల గురించి తెలుసుకోకుండా ఏం చేస్తున్నారు.?
- కుళాయి పనుల్లో పురోగతి ఏదీ?
- అధికారుల తీరుపై కలెక్టర్ విజయకృష్ణన్ ఆగ్రహం

మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఇంటింటికీ కుళాయి కనెక్షన్ల ద్వారా తాగునీరు ఇవ్వాలనే లక్ష్యంతో ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసినప్పటికీ పనుల పురోగతి లేకపోవడంతో అధికారులపై కలెక్టర్ విజయకృష్ణన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలాలలో జరిగే పనుల గురించి అధికారులు తెలుసుకోకుండా తమాషా చేస్తున్నారా.? అంటూ తీవ్ర అసంతప్తి వ్యక్తం చేశారు. అభివద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు తీరుపై జిల్లా, డివిజన్, మండలస్థాయి అధికారులతో కలెక్టరేట్ నుంచి వీక్షణ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని ప్రభుత్వం కషి చేస్తుంటే అధికారులకు పట్టడం లేదని కలెక్టర్ తీవ్ర అసహనం వ్యక్తంచేశారు. జలజీవన్ మిషన్ కింద గత ఏడాది రూ.205.22 కోట్లతో 723 పనులు మంజూరు చేయగా కేవలం 340 పనులు మాత్రమే ప్రారంభించడం ఏమిటన్నారు. మిగిలినవి మొదలు చేయకపోవడంపై నిలదీశారు. ఇటీవల మరో రూ.382.34 కోట్లతో 697 పనులు జిల్లాకు మంజూరయ్యాయన్నారు. ప్రతి ఇంటికీ ఎంతో ప్రయోజనం కలిగే పనుల ప్రాధాన్యతను అధికారులు గుర్తించలేకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. మండలస్థాయి అధికారులు సమీక్షలు జరపాలన్నారు. అభివద్ధి పనులను క్షేత్రస్థాయిలో ఖచ్చితంగా అధికారులు పరిశీలించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలను తనిఖీ చేసిన అధికారులు సంబంధిత గ్రామ కార్యదర్శులకు మెమోలు జారీచేయాలని కలెక్టర్ ఆదేశించారు. పరిశీలనలో గుర్తించిన లోపాలు సరిచేసుకోవాలని, తదుపరి తనిఖీలలో అవే అంశాలపై అధికారులు దష్టి సారించాలన్నారు. డివిజన్, మండలస్థాయిలో విధిగా స్పందన కార్యక్రమాన్ని ప్రతి సోమవారం సమర్థంగా నిర్వహించాలన్నారు. జగనన్న లేఅవుట్లలోని గహనిర్మాణ పనులు వేగంగా జరిగేలా 50 లబ్ధిదారులకు ఒక మేస్త్రీని అనుసంధానిస్తూ అధికారులు ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ఈ నెల చివరిలోగా పనులు పూర్తయ్యేలా లబ్ధిదారులను చైతన్య పరచాలని కలెక్టర్ పలు సూచనలు చేశారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు, డి.ఆర్.డి.ఎ. పీడీ బి.అర్జునరావు, డ్వామా పీడీ శంకరనాయక్, డిపిఒ రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, డివిజన్, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

మళ్లీ చంచల్‌గూడ జైలుకు..

(మొదటిపేజీ తరువాయి)

ఇచ్చారు. ప్రసాద్‌ను హత్య చేసిన వివరాలు మొత్తం పోలీసులు సేకరించి మరోసారి కందుకూరు కోర్టుకు హాజరుపరిచి.. అక్కడ నుంచి జ్యుడీషియల్ కస్టడీ ముగియడంతో చంచల్‌గూడా జైలుకు శేషయ్యను తరలించారు. శేషయ్య ద్వారా పూర్తి సమాచారం తీసుకున్న శింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్ మిగతా ఇద్దరినీ అరెస్టు చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది.

కొత్త ఆందోళనకు 'తెలుగుదేశం' శ్రీకారం

(మొదటిపేజీ తరువాయి)

కోట్లు సంపాదించారని, రాత్రింబవళ్లూ టిప్పర్లతో ఇసుకను తరలిస్తున్నారని ఆరోపించారు. అక్కడ నుంచే ఇసుక అక్రమ తవ్వకాలపై తహశీల్దారుతో మాట్లాడారు. వైపాలెం ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు నేతృత్వంలో వెలుగొండ సొరంగం వద్ద నిరసన చేపట్టారు. వెలుగొండ ప్రాజెక్టుపై జరుగుతున్న నిర్లక్ష్యంపై విమర్శలు చేశారు. మార్కాపురంలో ఇన్‌ఛార్జి కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' కార్యక్రమాన్ని చేపట్టారు. అన్నిచోట్లా తెలుగుదేశం నేతలు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైసిపి చేపట్టిన 'గడపగడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమానికి పోటీగా 'ఇదేం ఖర్మ..' పేరుతో తెలుగుదేశం పార్టీ కొత్త కార్యక్రమం చేపట్టడంతో నియోజకవర్గాల్లో రాజకీయ వేడి కూడా పెరిగింది. ఆరోపణలు, ప్రత్యారోపణలతో రెండు పార్టీల నడుమ పరిస్థితులు వాడివేడిగా మారే అవకాశాలున్నాయి.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- మార్కాపురం రూరల్

విశ్వాసం, ప్రగతి, ఆత్మగౌరవం అనే నినాదంతో 2023 జనవరి 28,29 తేదీల్లో విజయవాడలో ఐవైఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర మహాసభలకు సంబధించిన వాల్‌పోస్టర్ శుక్రవారం ఆవిష్కరించారు. ఐవైఎం జిల్లా అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర సలహా మండలి సభ్యుడు అష్రఫ్ అలీ మాట్లాడుతూ ఐవైఎం సామాజిక, సంఘ సేవా కార్యక్రమాలను చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమాఅతె ఇస్లామి హింద్ జిల్లా ఉపాధ్యక్షుడు సికిందర్, కార్యదర్శి ముహమ్మద్ ఖాన్, ఐవైఎం రాష్ట్ర సలహా మండలి సభ్యుడు అయూబ్ ఖాన్, ఐవైఎఉం పట్టణ అధ్యక్షుడు తలహా, కార్యకర్తలు ముజఫర్, హుసేన్,ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాశక్తి-తర్లుపాడు

మండల పరిధిలోని కేతగుడిపి ఎంపియుపి పాఠశాలను మండల ప్రత్యేక అధికారి కె.పరమేశ్వరరావు శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనాన్ని అందించాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు బి.శ్రీనివాస్, ఎంపిడిఒ ఎస్.నరసింహులు, వైఎస్ఆర్ కాంతి పథం ఎపిఎం డి.పిచ్చయ్య, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శింగరాయకొండలో జాబ్ మేళా

ప్రజాశక్తి -శింగరాయకొండ

యువతకు ఉపాధి కల్పించేందుకు జాబ్‌మేళాలు నిర్వహిస్తున్నట్లు వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు తెలిపారు. శింగరాయకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలోశుక్రవారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 22 కంపెనీలు ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని 6 మండలాల్లో నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ జాబ్ మేళా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఇనకొల్లు వెంకటేశ్వర్లు, ఎంఇఒ శివ నారాయణ, వైస్ ఎంపిపి సామంతుల రవికుమార్ రెడ్డి, శింగరాయకొండ సర్పంచి తాటిపర్తి వనజ , ఎంసిబి కార్పొరేషన్ డైరెక్టర్ పుట్టా వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రావెల్ అక్రమ తవ్వకాలు అడ్డగింత

కొలతలు వేస్తున్న మైనింగ్ అధికారులు

శింగరాయకొండ : మండల పరిధిలోని శానంపూడి గ్రామంలో గ్రావెల్ అక్రమ తవ్వకాలను ఎంఆర్‌పిఎస్ నాయకుడు రావినూతల కోటి మాదిగ ఆధ్వర్యంలో గ్రామస్తులు శుక్రవారం అడ్డుకున్నారు. అనంతరం జెసిబిని విజిలెన్స్ అధికారులకు అప్పగించారు. వారిని చూసి.. గ్రామ స్తులను చూసి ట్రాక్టర్లు వెళ్లిపోగా.. జెసిబిని అడ్డుకున్నారు. తహశీల్దారు సెలవులో ఉండటంతో డిప్యూటీ తహ శీల్దారు ఫోన్ చేయగా వస్తున్నామని చెప్పారే గానీ రాలేదు. మైనింగ్ అధికారులకు ఫోన్ చేసి.. విషయం చెప్పగా స్పందించి.. విజిలెన్స్ అధి కారులను పంపించారు. గ్రావెల్ అక్రమ తవ్వకాలు చేస్తున్న జెసిబిని సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రేణమాల మాధవ్, శానంపుడి ఎంఆర్‌పిఎస్ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు పొలాల్లోకి వెళ్లి అక్కడ జరుగుతున్న అక్రమ మైనింగ్ వ్యాపారం పరిశీ లించారు. ప్రభుత్వం అనుమతులు ఇచ్చిన దానికంటే ఎక్కువగా తవ్వకాలు చేశారని, అక్కడ ఉన్న వాహనాలను సీజ్ చేసి.. శింగరాయకొండ పోలీసులకు అప్పగించారు. శింగరాయ కొండ ఎస్ఐ ఫిరోజా ఫాతిమా కేసు నమోదు చేశారు. మరో వైపు వైసిపి నాయకులు కొందరు మైనింగ్ వ్యాపారులకు అండగా నిలిచారు. వారిని తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు వచ్చి పోలీసులతో మాట్లాడటం చర్చగా మారింది.

టిడిపి నాయకుడు ఆంజనేయులు మృతి

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి పట్టణానికి చెందిన టిడిపి నాయకులు కొండవీటి ఆంజనేయులు(62) శుక్రవారం గుండె పోటుతో మృతిచెందాడు. ఆయన మృతదేహాన్ని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామార్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాజీ సర్పంచి కాటూరి నారాయణ ప్రతాప్, టిడిపి పట్టణ అధ్యక్షుడు ముల్లా ఖుర్దూస్, ఎస్‌సి సెల్ మండల అధ్యక్షుడు జ్యోతిమల్లికార్జున రావు పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్లకు అంత్యక్రియలు

నివాళులర్పిస్తున్న ప్రముఖులు

ప్రజాశక్తి - బేస్తవారిపేట

మండల పరిధిలోని పూసలపాడు గ్రామంలో ఈతకు మృతి చెందిన ఆర్మీ జవాన్లు కర్నాటి రామచంద్రారెడ్డి, మార్తాల శివకోటేశ్వరరెడ్డి అంత్యక్రియలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఆర్మీ జవాన్ల మతదేహాలను కంభం ప్రభుత్వ వైద్యశాలలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు సందర్శించి నివాళులర్పించారు. టిడిపి గిద్దలూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్ రెడ్డి ఆర్మీ జవాన్ల మృతదేహాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి సేవలందించే ఇద్దరు జవాన్ల కోల్పోవటం దురదష్టకరమన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పలువురు టిడిపి నాయకులు, గ్రామస్తులు ఆర్మీ జవాన్ల మృతదేహాలకు నివాళుర్పించారు. అనంతరం భారీ జన సందోహం మధ్య ఆర్మీ జవాన్లకు అంత్యక్రియలు నిర్వహించారు.

పాస్ పుస్తకాలు పంపిణీ

హనుమంతునిపాడు : శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకంలో భాగంగా భూ హక్కుదారులకు ఎంపిపి గాయం సావిత్రి చేతుల మీదుగా శుక్రవారం పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు హరిబాబు, మాజీ ఎంపిపి గాయం బల రామిరెడ్డి, విఆర్‌ఒలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **KUNAPAREDDI KOTESWARA RAO,** S/o. **NARASIMHA RAO KUNAPAREDDI** (Old Name),R/o. Flat No: 302, Narasaiah Mansion, D. No: 7-4-43, Lawyer pet, Beside Syndicate Bank, Ongole, Prakasam Dt - 523002, A.P., I have changed my name to **KUNAPAREDDY KOTESWARA RAO,** S/o. **KUNAPAREDDY NARASIMHA RAO** (New name), Hence forth i will be known as **KUNAPAREDDY KOTESWARA RAO** will be applicable for all purposes

CHANGE OF NAME

I, VENKATESWARLU PONUGUPATI R/o. D.no:7-48, Kurichedu (Mandalam), Avulamanda (Post), **Mustla Gangavaram**, Prakasam District, Pin-523304, AP. I have changed my daughter's name from **PONUGUPATI SAIVENKATA RAMANAGALAKSHMI VAKULA** to **SAI VAKULA PONUGUPATI** Hereafter my daughter's name is known as **SAI VAKULA PONUGUPATI**

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి -దర్శి

అండర్-19 స్కూల్ గేమ్స్‌లో జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలోనూ రాణించాలని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎం.కొండారెడ్డి, జిల్లా కార్యదర్శి ఆది నారాయణ కోరారు. అండర్-19 బాలుర రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను శుక్రవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, పీడీలు రాజ్‌కుమార్, మోహన్, రమేష్ పాల్గొన్నారు.

ఒంగోలు 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

E.P. 717 |2019

AR. CLAIM NO. 4/2018

The Citizen co-operative Society Ltd. branch at ongole ....DHR

వర్సెస్

Chiditoti ramanaiah & another ....JDRs

ఒకటవ JDR తాకట్టు ఉంచిన ఆస్తి పై పాసు కాబడిన అవార్డు ప్రకారం వేలం కావలసిన ఒకటవ JDR తాలూకు స్థిరాస్తి వివరం. ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్ ఒంగోలు సబ్ రిజిస్ట్రార్ ఒంగోలు మునిసిపల్ ఏరియా అన్నవరప్పాడు గ్రామం R.S.No. 57/2, D. No. 37-1-413 (53) నంబరు గల 691.3 చ.గ.ల స్థలము లో నిర్మించిన భవనము (875/1984 నంబరు దస్తావేజు దాఖలా ఆస్తి) హద్దులు.

తూర్పు : Plot No. c/5 of N .నాగేంద్రమ్మ
దక్షిణం:Plot No. B/4 of K.తిరుపాలు రెడ్డి
పడమర:సొసైటీ రోడ్డు
ఉత్తరం :సొసైటీ రోడ్డు

DHR Value: Rs. 1,00,00,000/-
SRo value: Rs 1,52,08,600/-
Ameen Value: Rs.7,00,00,000/-
వేలం వాయిదా : 19.12.2022
Further Hg. :26.12.2022

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

ఒంగోలు
తేది : 02-12-2022

ఇట్లు
ముదివర్తి రాఘవరావు
పెళ్ళూరి వసుంధర
న్యాయవాదులు
సీతారాంపురం,ఒంగోలు

L.R. Notice

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A No: 1/2022

O.S 346/2014

ముడియం చిన్ననాగిరెడ్డి ....Petitioner/Plaintiff

Vs

ముడియం సుబ్బారెడ్డి(Died)HisLRs
ముడియం రామలక్ష్మమ్మ మరియు ఇతరులు ...... Respondents

To
6వ Respondent
దప్పిలి గీతాలక్ష్మి, వయసు: 37 సం॥లు,
భర్త: మోహన్‌రెడ్డి, సెల్: 9296562295
C/o: డి.రామక్రిష్ణారెడ్డి, తండ్రి: లక్ష్మిరెడ్డి
క్రిష్ణంరాజుపల్లి గ్రామం, పొదలకొండపల్లి (పోస్టు)
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా, సెల్: 9985261367.

పై నెంబరు దావా, వాది Declaration of right title నిమిత్తం ప్రతివాది ముడియం సుబ్బారెడ్డి పైన దాఖలు చేసియున్నాడు. దావా పెండింగ్ కాలములో, సదరు ప్రతివాది ముడియం సుబ్బారెడ్డి చనిపోయినందున దావాలో మిమ్ములను 6వ ప్రతివాదిగా చేర్చమని పిటీషనరు/వాది LR పిటిషను I.A.No:1/2022ను దాఖలు చేసియున్నాడు. నోటీసు మీకు ముట్టని కారణము చేత పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. ఇందు విషయమై నీకు ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల 26-12-2022వ తేదీ ఉదయం 10:30 గంటలకు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా: 26-12-2022
మార్కాపురం

వి.శ్రీనివాసరావు
అడ్వకేట్, మార్కాపురం.
సెల్: 9440510490.

లింకు డాక్యుమెంట్లు పోయినవి

మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్ కాలనీ నివాసి 'గుండా వెంకట కిరణ్' తండ్రి: పెద్ద వెంకటసుబ్బయ్యకు చెందిన జవహర్‌నగర్ కాలనీలో గల సర్వే నెంబర్ 262లో 130 చ.గ స్థలమునకు చెందిన డోర్ నెంబర్ 10/104-23-1కి సంబంధించి రిజిస్ట్రేషన్‌లో భాగమైన లింకు డాక్యుమెంట్లు జిరాక్స్ తీయించుకునేందుకు మార్కాపురం పట్టణంలోని నెహ్రూ బజారులోకి రాగా జారి పోయినవి. లింకు డాక్యుమెంటు నెంబర్ 1847/97. వెదికినా కనిపించలేదు. కావున ఎవరికైనా దొరికినయెడల తమకు అందజేయగలరని మనవి.

గుండా వెంకటకిరణ్
సెల్: 7799282857
7569282857

బహిరంగ ప్రకటన

శ్రీ డి. శ్రీకాంత్ అను వారికి సర్వే నెం.235/పి బల్లికురవ గ్రామము, బల్లికురవ మండలం, బాపట్ల జిల్లా (గతంలో ప్రకాశం జిల్లా) నందు 0.307 హెక్టార్స్‌లో కలర్ గ్రానైట్ మైన్‌కు స్టేట్ లెవల్ ఎన్విరాన్‌మెంట్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ అథారిటీ (SEIAA), ఆంధ్రప్రదేశ్ నుండి పర్యావరణ అనుమతి పొందినారు. దీనికి సంబంధించిన అనుమతి పత్రములు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వద్ద మరియు వారి వెబ్‌సైట్ www.appcb.ap.nic.in లోను పొందుపరచడమైనది. ఆర్డర్ నెం. **SEIAA/AP/PKM/MIN/ 12/2019/ 1524-78, తేది. 11.06.2020.**

శ్రీ డి. శ్రీకాంత్
సర్వే నెం.235/పి, బల్లికురవ (గ్రామం), బల్లికురవ (మండలం), బాపట్ల జిల్లా.

బహిరంగ ప్రకటన

మెస్సర్స్ **శ్రీ శివరామ** గ్రానైట్స్ అను వారికి సర్వే నెం.230/బి(పి), 233(పి), 237(పి), 238(పి) & 241(పి) బల్లికురవ గ్రామము, బల్లికురవ మండలం, బాపట్ల జిల్లా (గతంలో ప్రకాశం జిల్లా) నందు 1.850 హెక్టార్స్‌లో కలర్ గ్రానైట్ మైన్‌కు స్టేట్ లెవల్ ఎన్విరాన్‌మెంట్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ అథారిటీ (SEIAA), ఆంధ్రప్రదేశ్ నుండి పర్యావరణ అనుమతి పొందినారు. దీనికి సంబంధించిన అనుమతి పత్రములు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వద్ద మరియు వారి వెబ్‌సైట్ www.appcb.ap.nic.in లోను పొందుపరచడమైనది. ఆర్డర్ నెం. **SEIAA/AP/PKM/MIN/ 08/2019/ 1204-1499, తేది. 25.11.2019.**

మెస్సర్స్ **శ్రీ శివరామ గ్రానైట్స్**
సర్వే నెం.230/బి(పి), 233(పి), 237(పి), 238(పి) & 241(పి), బల్లికురవ గ్రామం, బల్లికురవ మండలం, బాపట్ల జిల్లా.

బహిరంగ ప్రకటన

మెస్సర్స్ అమూల్య మినరల్స్ సర్వే నెం.233, 235, 236 & 237 కొండాయపాలెం గ్రామము, చెన్నుపల్లి పోస్ట్, బల్లికురవ మండలం, బాపట్ల జిల్లా (గతంలో ప్రకాశం జిల్లా) నందు 1.00 హెక్టార్స్‌లో కలర్ గ్రానైట్ మైన్‌కు స్టేట్ లెవల్ ఎన్విరాన్‌మెంట్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ అథారిటీ (SEIAA), ఆంధ్రప్రదేశ్ నుండి పర్యావరణ అనుమతి పొందినారు. దీనికి సంబంధించిన అనుమతి పత్రములు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వద్ద మరియు వారి వెబ్‌సైట్ www.appcb.ap.nic.in లోను పొందుపరచడమైనది. ఆర్డర్ నెం. **SEIAA/AP/PKM-142/ 2013, తేది. 30.07.2013.**

మెస్సర్స్ **అమూల్య మినరల్స్**
సర్వే నెం.233, 235, 236 & 237, కొండాయపాలెం గ్రామం, చెన్నుపల్లి పోస్ట్, బల్లికురవ మండలం, బాపట్ల జిల్లా.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమోహన్

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని బాపట్ల జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి కృష్ణమోహన్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం బాపట్ల జిల్లా కేంద్రంలో ప్రజాసంఘాల కార్యాలయంలో రాష్ట్ర మహాసభల గోడపత్రికను సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మోంద్రు ఆంజనేయులు, టి కృష్ణమోహన్, నాయకులు బి అగస్టీన్, బి సుబ్బారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ డిసెంబర్ 8,9,10 తేదీలలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 29వ మహాసభలు ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో జరుగుతున్నాయని, ఈ మహాసభలకు మాజీ ఎంపీ బృందాకరత్, ఆల్

గోడ పత్రిక ఆవిష్కరిస్తున్న వ్యకాస నాయకులు

ఇండియా అధ్యక్ష కార్యదర్శులు విజయ రాఘవన్, బి వెంకట్ హాజరవుతున్నారని రాష్ట్ర మహాసభలో ప్రధానంగా కుటుంబానికి రెండు ఎకరాల భూమి పంచాలని, ఉపాధి హామీ చట్టం ద్వారా కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించి, రోజు వేతనం 600 ఇవ్వాలని, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి పనులు కల్పించాలని, అర్హులైన పేదలకు ఐదు సెంట్ల స్థలమిచ్చి, ఐదు లక్షల నిధులతో పక్క గహాలు నిర్మించి ఇవ్వాలని, ప్రజా పంపిణీ ద్వారా 15 రకాల నిత్యవసర సరుకులు అందించాలని, వితంతు, వృద్ధాప్య వికలాంగులు, ఒంటరి మహిళలకు 5,000 పెన్షన్ ఇవ్వాలని, విద్యా వైద్యం 25 శాతం ప్రైవేట్ రంగాల్లో పేదలకు ఉచితంగా అందించాలని తదితర సమస్యలపై రాష్ట్ర మహాసభలో చర్చిస్తామని వారు తెలిపారు. కావున మొదటిరోజు బహిరంగ సభకు వేలాదిమంది వ్యవసాయ కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

జగన్‌కు అండగా ఉందాం: మంత్రి నాగార్జున

ప్రజాశక్తి-చుండూరు

ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు మేరుగ నాగార్జున అన్నారు. చుండూరు మండలం చినగాదిలవర్రు గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఈ సందర్భంగా చిన్న గాదెలవర్రు గ్రామంలో ప్రతి కుటుంబాన్ని కలిసి గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి తెలియపరిచారు. ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గారు సంక్షేమ

ప్రజలతో మాట్లాడుతున్న మంత్రి మేరుగ నాగార్జున

పథకాలు నేరుగా అర్హులైన లబ్ధిదారుల అకౌంట్లోనే నేరుగా జమ చేస్తున్నారని అన్నారు. ఇటువంటి సంక్షేమ పాలనందిస్తున్న ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా ఉండాలని ఆయన కోరారు. గ్రామంలోని సమస్యలు ఆయన దృష్టికి వచ్చిన వాటిని త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాడిశెట్టి శ్రీనివాసరావు, ఎంపీపీ జూలాద్ రూబీను మండల పార్టీ కన్వీనర్ గాదె శివరామ కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు గాదెలవర్తి సుధీర్ రవికుమార్, సంజయ్, ఉదయ్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి: మోపిదేవి

ప్రజాశక్తి-నగరం

మండలంలో సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు పాల్గొన్నారు. ముందుగా మండలంలోని పెద్దవరం గ్రామంలో 20 లక్షల రూపాయలతో వేసిన సిసి రోడ్డును ప్రారంభించారు. అనంతరం దూలిపూడి గ్రామంలో 35 లక్షల రూపాయలతో నిర్మించనున్న వాటర్ ట్యాంక్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం మండలంలోని అధికారులు వారి శాఖలకు సంబంధించిన అభివృద్ధి, ప్రభుత్వ పథకాల ప్రగతి నివేదికలను వివరించారు. ఈ సందర్భంగా నవరత్నాలకు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ మోపిదేవి వెంకట రమణారావు

సంబంధించి అన్ని పథకాలు కలిపి నగరం మండలంలో ఇప్పటి వరకు మొత్తం 116 కోట్ల, 95 లక్షల, 51 వేలు అందించామని పేర్కొన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు ఆయా గ్రామాలకు సంబంధించిన సమాచారాన్ని అడినప్పుడు సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా తెలియపరచాలన్నారు. నియోజకవర్గంలో మొత్తం 89 గ్రామ సచివాలయాలు ఉండగా ఇప్పటివరకు 31 గ్రామ సచివాలయాల్లో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరిస్తానని అన్నారు. పలు సమస్యలను ఎంపీకి విన్నవించుకోగా తక్షణమే ఆ సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఎంపీ ఆదేశించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలిసి పనిచేసినప్పుడే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని, అందుకు కృషి చేయాలని ఎంపీ సూచించారు. సర్వసభ్య సమావేశంలో గుర్తించిన సమస్యలను సత్వరమే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోఎంపిపి చింతల శ్రీకృష్ణయ్య, జడ్పీటీసీ నాగమణి, డిఈ రేపల్లె, ఎంపీడీఓ రాధా రమణ, తహసీల్దార్ శ్రీనివాసరావు ఇతర అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

'డిజిటల్' మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఎస్‌పి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

యూపీఐ లావాదేవీలు చేస్తున్న సమయంలో క్రెడిట్, డెబిట్ కార్డ్ నంబర్ యుపిఐ, ఓటిపి, పిన్ మొదలైన వ్యక్తిగత వివరాలు ఎవరికీ షేర్ చేయవద్దని బాపట్ల జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ తెలిపారు. ఎవరికైనా డబ్బులు పంపాలన్నా, పేమెంట్స్ చేయాలన్నా పిన్ ఎంటర్ చేయడం తప్పనిసరి. కానీ డబ్బులు స్వీకరించడానికి పిన్ ఎంటర్ చేయాల్సిన అవసరం లేదనే విషయాన్ని గ్రహించాలని ఎస్‌పి చెప్పారు. డిజిటల్ చెల్లింపుల్లో తరచుగా మోసాలు జరుగుతున్నాయని, మేలుకోకుంటే మీ ఖాతాలోని డబ్బులు మాయం అవుతాయని ఎస్‌పి హెచ్చరించారు. ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో యూపీఐ మోసాల గురించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆన్‌లైన్ లావాదేవీలు చేసేటప్పుడు ఏ మాత్రం జాగ్రత్తగా లేకపోయినా మీ అకౌంట్‌లో ఉన్న నగదు మోసగాళ్ల చేతుల్లోకి వెళ్లిపోతుందని అన్నారు. యూపీఐ మోసాల్లో ఎక్కువగా పిన్ మోసాలు జరుగుతుంటాయన్నారు. నేరగాళ్లు పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, ఇతర యూపీఐల ద్వారా డబ్బుల కోసం అభ్యర్థన పంపడం, యూపీఐ పిన్ చెప్పండి అంటూ బురిడీ కొట్టిస్తున్నారని పేర్కొన్నారు. మొబైల్ వాలెట్ ఆధారిత మోసాలు చేయడానికి సులభమైన మార్గంగా ఈ తరహా నేరాలను ఎంచుకుంటున్నారన్నారు.

పోలీసులు రూపొందించిన ప్రచార చిత్రం

యూపీఐ మోసాల బారిన పడకుండా వుండాలంటే, మీ పిన్‌ను ఎవరితోనూ షేర్ చేయకూడదన్నారు. ఒకవేళ మీ పిన్ బహిర్గతమైందని మీకు అనుమానం వస్తే వెంటనే దాన్ని మార్చాలన్నారు. ఏదైనా చెల్లింపు లేదా బ్యాంక్ అప్లికేషన్ ద్వారా మీ యూపీఐ ఖాతాను యాక్సెస్ చేయడానికి మీరు ఎవరినీ అనుమతించకూడదన్నారు. యూపీఐ యాప్స్‌కు శక్తివంతమైన స్క్రీన్ లాక్‌ను ఏర్పాటు చేయడం మంచిదన్నారు. వెరిఫైకాని లింక్‌లపై క్లిక్ చేయవద్దన్నారు. యూపీఐ స్కామ్ అనేది యూజర్లను ట్రాప్ చేయడానికి హ్యాకర్లు ఉపయోగించే ఒక సాధారణ టెక్నిక్ అని అన్నారు. ఆయా యూపీఐ పేమెంట్స్ యాప్స భారీగా ఆఫర్లను ఇస్తున్నాయని చెప్పి ఒకటి, రెండు కంటే ఎక్కువ యూపీఐ యాప్స వాడడం మంచిది కాదన్నారు. యూపీఐ యాప్స్‌ను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ ఉండాలని, యాప్‌లను తాజా వెర్షన్‌కి అప్‌గ్రేడ్ చేయడంతో మీ యూపీఐ ఖాతాలను సురక్షితంగా ఉంచుతుందన్నారు. మీ కాంటాక్ట్ మరియు యూపీఐ సమాచారాన్ని సోషల్ మీడియా లేదా వెబ్‌సైట్‌లలో ఎప్పుడూ పోస్ట్ చేయవద్దని, మోసగాళ్లు మీ పోస్ట్‌లను చూసి మిమ్మల్ని సంప్రదించే అవకాశం ఉంటుందన్నారు. మీ లావాదేవీలను స్క్రీన్‌షాట్ తీసి ఉంచాలని, మీరు స్కామ్‌కు గురయినప్పుడు దాన్ని బ్యాంకు అధికారులకు తెలియపరచాలన్నారు. లేదా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, లేదా హెల్ప్‌లైన్ నెంబర్ 1930కు కాల్ చేయాలని లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్‌పి తెలిపారు.

దుప్పట్లను పంపిణీ చేస్తున్న మున్సిపల్ ఛైర్మన్ చల్లా అంకులు

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-చీమకుర్తి

స్థానిక బిసి హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. శుక్రవారం స్థానిక వసతి గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ చల్లా అంకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన లాంటి పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంక్షేమ అధికారి ముత్యాలప్రసాదు మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న వనరులను సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు సాగించాలన్నారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నాయకులు బి మల్లికార్జునరావు, సంగా బక్కిరెడ్డి, ఎస్‌కె మాబు, కె వెంకట్, చల్లా రామ్మూర్తి పాల్గొన్నారు.

శరవేగంగా ఆలయ నిర్మాణ పనులు

ప్రజాశక్తి-పర్చూరు: పర్చూరు వై జంక్షన్ వద్ద 95 అడుగుల అభయాంజనేయస్వామి విగ్రహ నిర్మాణం విగ్రహదాత ఎన్నారై చిమటా శ్రీనివాసరావు సహకారంతో పనులు శరవేగంగా జరుగుతున్నాయని విగ్రహ కమిటీ అధ్యక్షులు కోట హరిప్రసాద్ తెలిపారు. విగ్రహం ముందుభాగంలో స్వామి వారి మూలవిరాట్ కోసం దేవాలయ నిర్మాణానికి ఆదివారం ఉదయం 8.44 నిమిషాలకు శంకుస్థాపన కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనాలని హరిప్రసాద్ కోరారు.

నిర్మాణం పూర్తి చేసుకుంటున్న సిమెంట్ రోడ్డు

శ్మశాన వాటికకు సిమెంట్ రోడ్డు

ప్రజాశక్తి-పంగులూరు

ముప్పవరం-పంగులూరు రోడ్డు నుంచి ముస్లిం శ్మశాన వాటికకు, సిమెంట్ రోడ్డు నిర్మాణం పూర్తయినట్లు, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాయిని వెంకట సుబ్బారావు తెలిపారు. జిల్లా పరిషత్ నిధుల ద్వారా, 10 లక్షల రూపాయలతో ఈ రోడ్డు నిర్మించినట్లు చెప్పారు. పంగులూరు-ముప్పవరం రోడ్డు నుంచి, కోటపాడు వెళ్లే రోడ్లో నిర్మాణాన్ని చేపట్టారు. ముస్లిముల శ్మశాన వాటికకే కాకుండా, పొలాలకు వెళ్లే రైతులకు, రైతు కూలీలకు ఈ రోడ్డు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. సిమెంట్ రోడ్డు నిర్మాణం నిబంధనలకు లోబడి, ప్రతిష్టాత్మకంగా నిర్మించినట్లు సుబ్బారావు తెలిపారు. పంగులూరు మండలంలో, ఈ ప్రభుత్వ హయాంలో జిల్లా పరిషత్ నిధుల ద్వారా, మొట్టమొదటిగా విడుదలైన నిధులతో, చేపట్టిన మొట్టమొదటి పని ఇదేనని వెంకటసుబ్బారావు తెలిపారు. ఈ నిధులు రావడానికి సహకరించిన జడ్పిటిసి రాయిని ప్రమీలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

కృత్రిమ గర్భధారణ పట్ల అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి- కొత్తపట్నం

కృత్రిమ గర్భధారణ పట్ల పశుసంవర్ధక సహాయకులు అవగాహన పెంచుకోవాలని పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు బేబీరాణి తెలిపారు. మండల పరిధిలోని ఈతముక్కల పశు వైద్యశాలను శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా బేబీరాణి మాట్లాడుతూ ఎహెచ్‌ఎలు మైత్రి శిక్షణలో పాటించవలసిన నియమాలు, సలహాలు, సూచనల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పశు వైద్యాధికారి అనూష, వెలిగండ్ల మండలం హుస్సేన్ పురం, కనికనంపాడు ఆర్‌బికెల ఎహెచ్‌ఎలు యాసిన్ బాషా, సయ్యద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పత్రాలు అందజేస్తున్న నాయకులు

రైతులు అధికారుల సూచనలు పాటించాలి

ప్రజాశక్తి-భట్టిప్రోలు: రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని వేమూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కౌతారపు శ్రీనివాసరావు అన్నారు. భట్టిప్రోలు రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం వ్యవసాయ సలహా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన సంబంధిత అధికారులకు సూచనలు అందించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, సొమ్ము అందాల్సిన అంశాలపై చర్చించారు. రబి సీజన్‌కు మొక్కజొన్న విత్తనాల ఎంపిక, రైతులకు అవసరమైన యూరియా సరఫరాను కేంద్రాల ద్వారా సక్రమంగా అందేవిధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవికిరణ్మయి, ఏఓ మీరయ్య నాయకులు చెన్నయ్య, కమిటీ సభ్యులు ఉన్నారు.

అవగాహన సదస్సు

ప్రజాశక్తి-చీరాల: పట్టణంలోని ముంత వారి సెంటర్లో ఉన్న స్థానిక వివిఎస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాంపిటేటివ్ సెంటర్‌లో ఏపీ తెలంగాణ పోటీ పరీక్షల నిపుణులు ప్రొఫెసర్ బి ఉపేంద్రచే సబ్ ఇన్‌స్పెక్టర్, కానిస్టేబుల్ ఉద్యోగాలపై యువతకు ఉచిత అవగాహన సదస్సును ఏర్పాటు చేసినట్లు కోచింగ్ డైరెక్టర్ నక్కల కోటేశ్వరరావు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఐ కానిస్టేబుల్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో నిరుద్యోగ యువతకు నిర్దేశిక ఆలోచనను కల్పించి వారి ఉద్యోగ భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఆదివారం ఉదయం 9 గంటలకు ఏర్పాటు చేసిన ఉచిత అవగాహన సదస్సుకు చీరాల పరిసర ప్రాంత నిరుద్యోగ యువత హాజరై సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 8886352434 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

వరి పంట కోత ప్రయోగం నిర్వహిస్తున్న వ్యవసాయ అధికారులు

వరి పంటలో కోత ప్రయోగాలు

ప్రజాశక్తి-అమృతలూరు: అమృతలూరు మండల పరిధిలోని కోరు తాడిపర్రు గ్రామంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వారి ఆధ్వర్యంలో శుక్రవారం వరి పంటలో పంట కోత ప్రయోగాలను నిర్వహించారు. కోరుతాడిపర్రు గ్రామంలో 3 పంట కోత ప్రయోగాలు నిర్వహించగా 5.5మీ విస్తీర్ణంలో దిగుబడి వరుసగా 12.76 కేజీలు, 13.92 కేజీలు, 12.76 కేజీలు వచ్చింది. దీన్నిబట్టి ఒక ఎకరాకు సుమారు 27 బస్తాలు, 30 బస్తాలు, 33 బస్తాలు సరాసరి దిగుబడి వస్తుందని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఐ శ్రీకాంత్, ఏఎస్ఓ జి పోలేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు డి బాలభాస్కర్, కె శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేటి నుంచి జిపిడిపిపై శిక్షణ

ప్రజాశక్తి-అమృతలూరు

నేటి నుంచి 8 వరకు గ్రామ పంచాయతీ డెవలప్ ప్లాన్ పై సర్పంచ్ లు, ఎంపీటీసీ, పంచాయతీ, సచివాలయ సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని ఎంపిడిఓ మహబూబ్ సుబాని తెలిపారు. ఈ శిక్షణ తరగతులు స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో జరుగుతాయన్నారు. 3న మూల్పూరు, ఇంటూరు పెదపూడి, గ్రామాలకు, 5వ తేదీ అమృతలూరు, కోరు తాడిపర్రు, మోపర్రు 6న ప్యాపర్రు, తురిమెళ్ల, బోడపాడు, 8వ తేదీ గోవాడ, కూచిపూడి, వామన గుంటపాలెం పంచాయతీల సిబ్బందికి షెడ్యూల్‌గా ఉందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో తహశీల్దారు, ఎంపిడిఓ, ఏఓ, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్, హౌసింగ్ ఏఈలు, ఏపిఎం, ఏపిఓ, ఫ్రంట్ లైన్ వర్కర్లు తప్పక హాజరవ్వాలని కోరారు.

ఇసుక మాఫియా ఆగడాలను సహించం: గొట్టిపాటి

అక్రమంగా ఇసుకను తవ్వుతున్న జెసిబి యంత్రాన్ని అడ్డుకున్న టిడిపి శ్రేణులు ● 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' అని ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-అద్దంకి

రాష్ట్రంలో ఇసుక అధికార వైసిపి నాయకుల ఆధ్వర్యంలో సాగుతున్న ఇసుక మాఫియా ఆగడాలను సహించబోమని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ హెచ్చరించారు. వైసిపి నాయకులకు ఇసుక కోట్లు కుమ్మరించే ఆదాయ వనరుగా మారిందని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం అద్దంకి నియోజవర్గంలోని తిమ్మాయపాలెం గుండ్లకమ్మ నదీ పరివాహక ప్రాంతాన్ని రైతులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానికులతో కలిసి ఆయన పరిశీలించారు. అక్రమ తవ్వకాలు జరుపుతున్న జేసీబీ యంత్రాన్ని అడ్డుకుని బయటకు పంపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అద్దంకి గుండ్లకమ్మ పరీవాహక తీరంలో అనుమతికి మించి పెద్దఎత్తున అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. నిర్ణయించిన ధర కంటే దాదాపుగా 3వేల రూపాయలు ఎక్కువ వసూలు చేస్తున్నారన్నారు. అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా తవ్వుతున్నారని, చిన్నపాటి లోయల్లా దర్శనమిస్తున్న ఇసుక గుంతలే ఇందుకు తిరుగులేని సాక్ష్యాలని, 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' అంటూ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. అధికార పార్టీ నేతలు ఇసుకను తరలించడం ద్వారా కోట్ల రూపాయలను కొల్లగొడుతున్నారని ఆరోపించారు. రాత్రింబవళ్లు టిప్పర్ల ద్వారా సుదూర ప్రాంతాలకు, నగరాలకు ఇసుకను తరలించి సొమ్ము చేసుకొంటున్నారన్నారు. తిమ్మాయపాలెం గుండ్లకమ్మ పరివాహక ప్రాంతమైన అద్దంకి పరిసర ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా జేసీబీలతో ఇసుక తవ్వకాలు చేపడుతున్నారని అన్నారు. అద్దంకి మండలంలోని చక్రాయపాలెం, గోపాలపురం, రామాయపాలెం, నరసింహాపురం, అద్దంకిలోని గుండ్లకమ్మ పరివాహక ప్రాంతాల్లో ఇసుకాసురుల అక్రమాల జోరు పెరిగిందని, తవ్వకం ప్రాంతాలు మారుస్తూ వైసిపి నేతలు కాసులు దండుకుంటున్నారని అన్నారు. గత తెలుగుదేశం హయాంలో ప్రజలకు ఉచితంగా ఇసుకను ఇచ్చామని, అలాంటిది వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఇసుక అన్నది వైసీపీ నేతలకు దోపిడీ వస్తువై... సామాన్యులకు అందకుండా పోయిందని అన్నారు.

అడ్డగోలుగా ఇసుక తవ్వడంతో గుంతలు ఏర్పడిన దృశ్యం

తహసీల్దారుతో మాట్లాడుతూ..

పర్యావరణానికి ముప్పు తెచ్చే విధంగా ఇక్కడ ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. దీన్ని అరికట్టాల్సిన రెవెన్యూ, పోలీసులు వైసీపీ నేతలను వదిలేసి.. ఇదేమిటని అడిగిన ప్రజలపైనే అధికారులు ఇబ్బందులకు గురిచేయడం దారుణమని అన్నారు. అదేవిధంగా తిమ్మాయపాలెం, అద్దంకి శివారు గుండ్లకమ్మ నది ఒడ్డున సుమారు 14 గ్రామాల ప్రజల దాహార్తి తీర్చేందుకు నీటి బావులు ఉన్నాయని, వాటి సమీపంలోనే ఇసుక ఎత్తడంతో కోతకు గురై నీటి బావులు కూలిపోయే ప్రమాదం నెలకొన్నా అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయమని విమర్శించారు. గడచిన వారంలో రేషన్ బియ్యం అద్దంకి నుంచి పెద్దఎత్తున రవాణా జరుగుతుందని తెలిపానని, ఇందుకు రెండు రోజుల క్రితం విజిలెన్స్ అధికారుల దాడులలో వెలుగు చూసిన నిజాలే నిదర్శనమన్నారు. తనిఖీల్లో దొరికినప్పుడు ఒకరిద్దరు అధికారులను విధుల నుంచి తొలగించి చేతులు దులుపుకోవడం మినహా వెనుక ఉన్న పాత్రధారులను, అసలైన సూత్రధారులను వెలికి తీయడం లేదని పేర్కొన్నారు. జిల్లాలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శింగరకొండను స్థానిక ప్రజలు దశాబ్దాలుగా కాపాడుకుంటూ వస్తే నేడు కొండను మట్టితవ్వకాలతో పందికొక్కులవలే తొలిచేస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో కొందరు ఉన్నతాధికారులు వైసిపి నేతల ఒత్తిళ్లకు లోబడి ఇసుక, మట్టి, మద్యం మాఫియాపై చూసీ చూడనట్లు వ్యవహరించడం మంచి పద్ధతి కాదని, ఆ కొందరు అధికారులు తమ వ్యవహార శైలిని మార్చుకోవాలని హితవు పలికారు.

ఎస్ఈబి అధికారితో..

నదీ ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నాయని రైతులు ఫిర్యాదులు చేస్తున్నా బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఉన్నత చదువులు చదివి మండల స్థాయి ఉద్యోగులుగా ఉంటూ ప్రజలు కట్టే పన్నుల నుంచి జీతాలు తీసుకుంటూ వారికి న్యాయం చేయాల్సిందిపోయి అధికార పార్టీ అడుగులకు మడుగులొత్తడం ఉద్యోగ బాధ్యతకు ద్రోహం చేసినట్లేనని, వెంటనే ఇసుక అక్రమ తవ్వకాలను ఆపాలని అన్నారు. ఇసుక తవ్వే జేసీబీ యంత్రాలను వెంటనే తరలించకపోతే అద్దంకి-నార్కెట్ పల్లి జాతీయ రహదారిపై ఆందోళన చేసేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు. దీంతో జేసీబీ యంత్రాన్ని బయటకు పంపారు.

భూగర్భ గనుల శాఖ ఉపసంచాలకులతో మాట్లాడుతూ..

ఇసుక అక్రమ రవాణా వల్ల వర్షాకాలంలో నీరు పంట పొలాల ముందుకువచ్చి కోతకు గురై రైతాంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. అనుమతులు లేకుండా తవ్వకాలు జరుగుతున్నా మైనింగ్ శాఖ చర్యలు శూన్యమని కింది స్థాయి అధికారులకు సరైన ఆదేశాలిచ్చి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని కోరారు. ఆన్‌లైన్‌లో ఇసుక బుకింగ్ ఓ మాయజాలంలా మారిందన్నారు. అద్దంకి నియోజకవర్గంలో జరుగుతున్న ఇసుక దోపిడీపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టిడిపి ప్రభుత్వ హయాంలో ఉచితంగా ఇసుకను అందించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడగలిగామని ఎమ్మెల్యే గుర్తుచేశారు. ఇసుక కావాల్సిన వారు రవాణా చార్జీలు భరిస్తే సరిపోయేదన్నారు. ఇప్పటికైనా ఉచిత ఇసుక పాలసీని పునరుద్ధరించి నిర్మాణ రంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అద్దంకి నియోజకవర్గంలో అధికార పార్టీ నేతలు కాదేదీ కబ్జాకు అనర్హం అన్నట్లు వాగులు, వంకలు, చెరువులు, బడి, గుడి, దేన్నీ వదలడం లేదని అన్నారు. అధికారులు బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే బాధితుల పక్షాన అండగా ఉంటూ పెద్దఎత్తున ఆందోళన చేసేందుకు వెనుకాడబోమని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి జగనన్నకు మద్దతిద్దాం: వెంకటేష్ బాబు

ప్రజాశక్తి-వేటపాలెం

ముఖ్యమంత్రి జగనన్నకు రానున్న ఎన్నికల్లో పూర్తి స్థాయిలో మద్దతు తెలపాలని చీరాల వైఎస్ఆర్‌సిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్‌బాబు అన్నారు. శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యాక్రమాన్ని వేటపాలెం-2,3 సచివాలయాల పరిధిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో ఆయన మాటా మంతీ కలిపారు. అడగకుండానే ప్రజల అవసరాలు తీర్చే జగనన్నను మనమందరం గుర్తుంచుకోవాలని కోరారు. ప్రజలకు జగనన్న పథకాలు అందుతున్నాయా లేదా? ఇంకా ఏవైనా సమస్యలు ఉన్నాయా అంటూ ప్రజలతో మాట్లాడారు. గ్రామంలో ఉమ్మడి సమస్యలపై వచ్చే ఫిర్యాదులకు అక్కడికక్కడే అధికారులతో చర్చించి పరిష్కార మార్గం చూపుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎంవిఎస్ శర్మ, వెలుగు ఏపిఎం బి శ్రీనివాసరావు, సెక్రటరీ హరిబాబు, నాయకులు అందే కృష్ణ, జిడుగు మస్తాన్, వేటపాలెం మండల వ్యవసాయ బోర్డు చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, అక్కాయపాలెం మాజీ సర్పంచ్ జంగిలి వెంకటరామారావు, మున్నంగి అరుణకుమార్, కరణం మురళి, సాధు రాఘవ, రామన్నపేట సర్పంచ్ కందేటి రమణ, రొండా భరత్ కుమార్, లేళ్ల శ్రీధర్, పృథ్వీ, చంద్రమోహన్ పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న కరణం వెంకటేష్ బాబు

ప్రజలకు చేరువలో డిఎస్పీ కార్యాలయం: మంత్రి

ప్రజాశక్తి-రేపల్లె

రేపల్లె సబ్ డివిజన్ పరిధిలోని రేపల్లె, వేమూరు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండేలా నూతన డీఎస్పీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయటం శుభ పరిణామమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున అన్నారు. రేపల్లె, వేమూరు నియోజకవర్గాలకు కలిపి రేపల్లెలో నూతనంగా ఏర్పాటు చేసిన డిఎస్పి కార్యాలయాన్ని మంత్రి నాగార్జున, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు, ఎస్‌పి వకుల్ జిందాల్ ప్రారంభించారు. రేపల్లె డివిజన్ నూతన డిఎస్పీగా నియమితులైన టి మురళీకృష్ణకు మంత్రి నాగార్జున, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు, ఎస్పీ వకుల్ జిందాల్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి నాగార్జున మాట్లాడుతూ రెవెన్యూ సేవలే కాకుండా లా అండ్ ఆర్డర్ కూడా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రజల ముంగిటికే పరిపాలన అందించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గత మూడున్నర సంవత్సరాలుగా ప్రజలకు ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ పాలన సంస్కరణలో భాగంగా డివిజన్ కేంద్రంలోని రెవెన్యూ సేవలు లా అండ్ ఆర్డర్ సచివాలయ సేవలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అందిస్తున్న ఘనత ఒక్క వైసీపీ ప్రభుత్వానికి దక్కుతోందని పేర్కొన్నారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు మాట్లాడుతూ ఇప్పటికే రేపల్లె నియోజకవర్గంలో కోట్ల రూపాయలతో గత మూడున్నర సంవత్సరాల కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అందించటమే కాకుండా, గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా అనేక సమస్యలను తెలుసుకుని అప్పటికప్పుడు ఆ సమస్యలను పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో బాపట్ల డిఎస్పీ కార్యాలయానికి వెళ్లి రావాలంటే ఒకరోజు పట్టేదని, ఇప్పుడు ఆ సమస్య లేదని అన్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ బాపట్ల జిల్లా ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా రేపల్లెలో పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేయడం హర్షణీయమని అన్నారు. డిఎస్పి మురళీకృష్ణను, ఇతర సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కట్టా మంగ, మున్సిపల్ కమిషనర్ బి విజయ సారథి, వైసిపి పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి, రూరల్ కన్వీనర్ గాదె వెంకయ్య బాబు, ది కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ చదలవాడ శ్రీనివాసరావు, పట్టణ సీఐ విజయచంద్ర, రేపల్లె వేమూరు నియోజకవర్గ పోలీస్ సిబ్బంది మహిళా పోలీసులు పాల్గొన్నారు.

డిఎస్‌పి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి మెరుగు నాగార్జున

సమైక్య ఉద్యమాలతో వ్యవసాయ రంగాన్ని రక్షించుకోవాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు

ప్రజాశక్తి-సంతనూతలపాడు రూరల్

మాట్లాడుతున్న కంకణాల ఆంజనేయులు

పాలకుల విధానాలతో వ్యవసాయ రంగం సంక్షోభంలోకి కూరుకు పోతున్నదని, రైతు కూలీలు సమైక్య ఉద్యమాలతో రక్షించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు కోరారు. ఈ నెల 8,9,10 తేదీల్లో ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో నిర్వహిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని మండల పరిధిలోని మైనంపాడు గ్రామంలో శుక్రవారం ప్రచార జాతాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుంచి బయటకు తెస్తామని ప్రధాన మోడీ పలికిన మాటలన్నీ నీటిమూటల య్యాయని తెలిపారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక ఆదుకునే దిక్కు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. మరో వైపు అంబానీ, ఆదానీలు అనేక రెట్లు ఆస్తులను కూడా పెట్టుకుని ప్రపంచ స్థాయి కుబేరులుగా మారుతున్నారని అన్నారు. జిల్లాలో మూడున్నర లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేసే రైతులు గిట్టుబాటు ధర లేక సగం భూమిని పడావుగా పెట్టారని తెలిపారు. మిర్చికి తెగుళ్ల సోకడంతో రైతులు తల్లడిల్లుతున్నారని తెలిపారు. పొలాల్లో పని చేసే కష్టజీవులకు పంటల మార్పిడి ఫలితంగా పని దినాలు కుదించబడుతున్నాయని తెలిపారు. మైనంపాడు లో ప్రారంభమైన ప్రచార జాతా సంతనూతలపాడు, ఎండ్లూరు, కామేపల్లి వారిపాలెం, మంగమూరు, చంద్రపాలెం, గంగవరం, గుమ్మళంపాడు ఎనికపాడు, మాచవరం, చిలకపాడు, వేములపాడు, మద్దులూరు మీదుగా అనకర్లపూడి చేరుకుంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకుడు కంకణాల వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి అన్నవరపు శేషారావు, నాయకులు అద్దంకి భగత్ సింగ్, తన్నీరు సుబ్బారావు, జిఎంపిఎస్ రాష్ట్ర కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి, రైతు సంఘం నాయకులు గుండవరపు సుబ్బారావు, షేక్ నాయబ్ పాల్గొన్నారు. **కొండపి :** ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తృతం చేసి, ఆహార భద్రత చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కెజి. మస్తాన్ డిమాండ్ చేశారు. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో ఈనెల 8,9,10 తేదీల్లో నిర్వహిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ చేపట్టిన ప్రచార జాతాకొండపిలో పర్యటించింది. ఈ సందర్భంగా మస్తాన్ మాట్లాడుతూ ఆహార ధాన్యాల ఉత్పత్తిలో దేశం ముందుకు పోతుందని, ప్రపంచానికి ఆహార ధాన్యాలు అందిస్తామని గొప్పలు చెప్పుకుంటున్న మోడీ ప్రభుత్వం దేశ ప్రజల ఆకలి తీర్చే చర్యలు చేపట్టకపోవడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నెరుసుల వెంకటేశ్వర్లు, కంకణాల ఆంజనేయులు, జిల్లా నాయకులు కె.వెంకటేశ్వర్లు ,అన్నవరపు శేషారావు, పూరిమెట్ల బ్రహ్మయ్య, అంగలకుర్తి బ్రహ్మయ్య ,గడ్డం వందనం, ఎల్.సుధాకర్, గడ్డం పిచ్చయ్య, తలారి దావీదు, పి.ఆదాం, మల్లె సంపూర్ణ, లక్కీపోగు సాల్మన్‌రాజ్, అంగలకుర్తి బన్నీ, ముసలయ్య పాల్గొన్నారు. **మద్దిపాడు :** ఏలూరు జిల్లా జంగారెడ్డి గూడెంలో ఈనెల 8,9,10 తేదీల్లో నిర్వహిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘము రాష్ట్ర మహాసభలు జయ ప్రదం చేయాలని మండల కార్యదర్శి ఉబ్బా వెంకటేశ్వర్లు కోరారు. మండల పరిధిలోని బసవన్న పాలెం వ్యవసాయకార్మిక సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉబ్బా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భూమి కోసం బుక్తి కోసం పోరాడిన చరిత్ర వ్యవసాయ కార్మిస కార్మిక సంఘానికి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మధు, మేరీ తదితరులు పాల్గొన్నారు. **చీమకుర్తి :** పేదలకు ఇళ్ల స్థలాలకై ఉద్యమించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ చేపట్టిన ప్రచార జాతా మండలంలోని పలు గ్రామాలలో పర్యటించింది. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్‌లో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో 30 ఏళ్ళుగా అధికారంలో ఉన్న ప్రభుత్వాలు పేదలకు ఇళ్ళ ఇంటి స్థలాలు ఇవ్వడం విస్మరించాయని తెలిపారు. ప్రచారజాతా మండల పరిధిలోని రామచంద్రాపురం, పిడతలపూడి, జిఎల్‌పురం, గోనుగుంట,కెవి.పాలెం, చీమకుర్తి, పల్లామల్లి, బండ్లమూడి, మంచికలపాడు గ్రామాలలో పర్యటించింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కంకణాల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు కె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు జ్ఞాపికను అందజేస్తున్న ఆలయ పాలకవర్గం

వల్లూరమ్మను దర్శించుకున్న కలెక్టర్

ప్రజాశక్తి-టంగుటూరు

జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటైన శ్రీవల్లూరమ్మ ఆలయ విశిష్టత గురించి విన్నానని, దేవస్థానం ప్రాముఖ్యత ఎంతో గొప్పదని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు. మండల పరిధిలోని వల్లూరమ్మ దేవస్థానాన్ని కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. అనంతరం శ్రీ వల్లూరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ అర్చక స్వాములు కలెక్టర్ దినేష్ కుమార్‌కు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి చైర్మన్ కాలే శ్రీనివాసులు, టంగుటూరు తహశీల్దారు కె. చిరంజీవి, ఆలయ అర్చకుడు సోమరాజుపల్లి నాగేశ్వరరావు, ఎక్స్ అఫీషియో మెంబర్ బద్దిపూడి ఉమాశంకర్, గ్రామ సర్పంచి వల్లూరు పద్మ, మాజీ సర్పంచ్ కుందం హనుమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీలో కోర్సులు కొనసాగించాలి

ఎస్‌ఎఫ్‌ఐ ప్రకాశం జిల్లా కమిటీ డిమాండ్

ఒంగోలు కలెక్టరేట్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో సీట్లు భర్తీ కాలేదనే సాకుతో 254 కోర్సులను మూసివేయడం తగదని, వాటిని కొనసాగించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వినోద్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లోని కోర్సులలో తక్కువ అడ్మిషన్లు జరిగాయనే నెపంతో కోర్సులను మూసివేయడం దుర్మార్గమన్నారు. .ఈ నిర్ణయం భవిష్యత్‌లో ఉన్నత చదువుల నుంచి పేద విద్యార్థులను దూరం చేయడమే తప్ప మరొకటి కాదన్నారు. కరోనాతో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణతాశాతం తగ్గిందని, ఇంటర్ ఫలితాలు విడుదలై మూడు నెలల తర్వాత డిగ్రీ అడ్మిషన్లను ప్రభుత్వం ప్రారంభించి ఒదన్నారు. అడ్మిషన్లు ఆలస్యం కావటంతో విద్యార్థులు పక్క రాష్ట్రాలకు వెళ్లారని, మరికొంత మంది ఉద్యోగాలు, ఉపాధి చూసుకున్నారని తెలిపారు. వీటిని గమనంలో పెట్టుకొని డిగ్రీ కోర్సులను కొనసాగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.డిగ్రీ కోర్సులను కొనసాగించక పోతే. రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని వినోద్ హెచ్చరించారు.

4న ఎంపీ మాగుంట పర్యటన

ఒంగోలు కలెక్టరేట్ : ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఈనెల 4న పలు కార్యక్రమాలలో పాల్గొననున్నారు. ఉదయం 8 గంటలకు తన కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. 10 గంటలకు ఒంగోలు మినీ స్టేడియం సమీపంలోని జవహర్ నవోదయ విద్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్న 33వ సంవత్సర క్రీడల దినోత్సవ కార్యక్రమానికి హాజరవుతారు. 10.30 గంటలకు రామ్ నగర్ 6 లైన్‌లోని ఎన్‌ఆర్‌కెఎం లాడ్జి మయూరి మ్యారేజ్ బ్యూరో ప్రారంబోత్సవ కార్యక్రమానికి హాజరవుతారు. 11 గంటలకు స్థానిక అంబేద్కర్ భవనంలో మాజీ సైనిక ఉద్యోగులు నిర్వహించే నేవీడే ఉత్సవాలలో పాల్గొంటారు. మధ్యా హ్నం 1 గంటకు తన కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం ఐదు గంటలకు స్థానిక కార్యక్రమాలకు హాజరవుతారు. సాయంత్రం 6 గంటలకు తన కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు.

కామేపల్లిలో 'పొలంబడి'

ప్రజాశక్తి- జరుగుమల్లి

మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో పొలంబడి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వరి పొలాన్ని మూడు భాగాలుగా విభజించి రంగు రిబ్బనులను కర్ర పుల్లలకు కట్టి ఆకుల కత్తిరింపు ప్రయోగం గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఒ డి.యుగంధరరెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు మీరావలి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జెఎన్‌టియుకే హాకీ జట్టుకు పేస్ విద్యార్థి

టంగుటూరు : స్థానిక పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఎ.రాజేష్ అనే విద్యార్థి జెఎన్‌టియుకె హాకీ జట్టుకు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ శుక్రవారం తెలిపారు. గత నెల 24న కాకినాడలోని జెఎన్‌టియులో హాకీ జట్టు ఎంపికలు నిర్వహించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పేస్ కళాశాల విద్యార్థి రాజేష్‌ను జెఎన్‌టియుకె జట్టుకు ఎంపిక చేశారు. ఈనెల 11 నుంచి 16 వరకూ బెంగళూరులోని సిటీ కళాశాలలో నిర్వహిస్తున్న పోటీల్లో రాజేష్ పాల్గొననున్నాడు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, కళాశాల ప్రిన్సిపల్ మూర్తి, స్టూడెంట్స్ డీన్ వీరాంజనేయులు, ఎఒ రమణబాబు, సివిల్ విభాగాధిపతులు రవీంద్ర, గోపి, గణేష్ నాయుడు, కళాశాల అధ్యాపక సిబ్బంది తదితరులు రాజేష్‌కు అభినందనలు తెలియజేశారు.

విత్తన శుద్ధిపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

ఒంగోలుకలెక్టరేట్ : ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చునని ఎడిఎ రమేష్ తెలిపారు. మండల పరిధిలోని దశరధపల్లి గ్రామ రైతు భరోసా కేంద్రం వద్ద వ్యవసాయ సలహా మండలి సమావేశం శక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిఎ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చునని తెలిపారు. అదేవిధంగా భూమి ఆర్యోగం బాగుపడుతుందని తెలిపారు. అనంతరం విత్తన శుద్ధిపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఎఒ కిషోర్, ప్రకృతి వ్యవసాయం కొప్పోలు యూనిట్ ఇన్‌ఛార్జి ఇందిరా, సిఆర్‌పి మాధురి, కొప్పోలు యూనిట్ సభ్యులు ఇందిర, మాధవి, రైతులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాలు ఇవ్వడంలో ప్రభుత్వం కక్ష సాధింపు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

టిడ్కో గృహాలను పరిశీలిస్తున్న సిపిఐ నాయకులు

రాష్ట్ర వ్యాప్తంగా టిడ్కో గహాలు పేదలకు పంపిణీ చేయడంలో ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకష్ణ విమర్శించారు. ఒంగోలు సమీపంలోని చింతల వద్ద నిర్మించిన టిడ్కో గహాలను సిపిఐ ప్రతినిధులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రామకష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో టిడ్కో ఇళ్ళు గత ప్రభుత్వంలో ఎలా ఉన్నాయో ఇప్పుడు అలాగే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే టిడ్కో ఇళ్ళు పూర్తి చేసి పేదలకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆలస్యం చేస్తే టిడ్కో గహాలు కూలిపోయే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికే ఇనుము తుప్పు పట్టి, ఇళ్ల చుట్టూ నీరుచేరి, శిథిలావస్థకు చేరుతున్నాయన్నారు. టిడ్కో గృహాలను పేదలకు ఇవ్వాలని సిపిఐ ఆధ్వర్యంలో ఈనెల 5 నుంచి 10 వరకూ సంబంధిత అధికారులకు విజ్ఞాపన పత్రాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శి ఎంఎల్.నారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శివెంకట్రావు, ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్.చౌదరి, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు విజయ, ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రామకష్ణ, సిపిఐ నాయకుడు ఉప్పుటూరి ప్రకాశరావు పాల్గొన్నారు.

అర్హత కలిగిన ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకం

వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు

ప్రజాశక్తి-శింగరాయకొండ



స్థానికులతో మాట్లాడుతున్న అశోక్‌బాబు

అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకం అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు తెలిపారు. శింగరాయకొండ పంచాయతీలోని నాలుగు సచివాలయాల పరిధిలో చేపట్టిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా రైల్వే రోడ్‌లో ప్రజా దర్బార్ నిర్వహించారు. అర్హత ఉండి ఇంటి పట్టాలు రానివారు. పట్టా ఇచ్చి స్థలం చూపని వారు, ఇంటి పట్టా ఉండి ఇల్లు కట్టని వారు ఈ కార్యక్రమానికి హాజయ్యారు. ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు వెంకటేశ్వర్లు, ఇఒఆర్‌డి అంజలీదేవి , ఎంఇఒ శివ నారాయణ, వెలుగు అధికారులు రాంబాబు, ఆదిశేషు, కోఆప్షన్ మెంబర్ సర్దార్ , సర్పంచి తాటిపర్తి వనజ, పంచాయతీ కార్యదర్శి శరత్ బాబు, విద్యుత్ ఎఇ సాంబశివరావు, హౌసింగ్ ఎఇ నాగరాజు, వైస్ ఎంపిపి సామంతుల రవికుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ లియాకత్ , మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు సలీం బాషా పాల్గొన్నారు.

వికలాంగుల ధర్నా

యర్రగొండపాలెం : వికలాంగుల పెన్షనును రూ. 6 వేలకు పెంచాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్మా రాజయ్య డిమాండ్ చేశారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ వికలాంగుల పెన్షనును రూ. 3000 నుంచి రూ. 6000 వేలకు పెంచాలన్నారు. వికలాంగుల హక్కుల చట్టం 2016ను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని తెలిపారు.అనంతరం తహశీల్దారు రవీంద్రారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు పోలేపల్లి పెద్ద పాలంకయ్య, కొత్తపల్లి కిషోర్, ఆవుల శ్రీను, కురంగి శ్రీనివాసులు, చిలకల చిన్న పాలంకయ్య, సోమిలీభాయ్, సైదమ్మ, శ్రీను, త్రివేణి, తెల్లమేకల నారాయణ పాల్గొన్నారు.

వ్యవసాయ సలహా మండలి సమావేశం

పెద్దారవీడు : మండల పరిధిలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో గ్రామ వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం నిర్వహించారు. పుచ్చకాయలపల్లి రైతు భరోసా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎఒ బుజ్జిబాయి మాట్లాడుతూ నవంబర్ 28న విడుదలైన వైఎస్ఆర్ సున్న వడ్డీ పంట రుణాల లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ గురించి ఆరా తీశారు. 2022 ఖరీఫ్‌కు సంబంధించిన పంట నమోదు రసీదులను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు లాలూనాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన

పెద్దదోర్నాల : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ నియంత్రణపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ షేక్ షావలి మాట్లాడుతూ ఎయిడ్స్‌ను నిర్మూలించి మానవ సమాజాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఏనుగుల రవికుమార్, చిట్యాల రమణారెడ్డి, వి.హార్లీ జయరాజ్, కష్టారెడ్డి, నరసింహరాజు, బొటుకు యల్లారావు, రాజేష్, రోహిణి, రాజేశ్వరి, నాగలక్ష్మి, లక్ష్మీ ప్రసన్న, సాగర్ పాల్గొన్నారు.

జగనన్న కాలనీ లేఅవుట్ల పరిశీలన

పొన్నలూరు : మండల పరిధిలోని వేంపాడు, వెల్లటూరు గ్రామ పంచాయతీల్లోని జగనన్న లేఅవుట్లను మండల స్పెషల్ ఆఫీసర్ జ్యోతి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె జగనన్న కాలనీ లబ్ధిదారులతో మాట్లాడారు. గృహాలు నిర్మించుకున్న వారి వెంటనే బిల్లులు వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రత్నజ్యోతి, తహశీల్దారు శైలేంద్రనాద్, హౌసింగ్ ఎఇ సుబ్బారావు, సచివాలయ ఎసిబ్బంది, పాల్గొన్నారు.

యర్రగొండపాలెం : జగనన్న ఇళ్ల నిర్మాణాల ప్రగతి, మౌలిక సదుపాయాల కల్పనపె మండలంలోని నరసాయిపాలెం గ్రామంలో శుక్రవారం హౌసింగ్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం తహశీలత్దారు రవీంద్రారెడ్డి మాట్లాడుతూ జగనన్న కాలనీ గృహ నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నామన్నారు. జగనన్న కాలనీల్లో ఇప్పటికే విద్యుత్, నీటి సరఫరా, రోడ్ల నిర్మాణం వంటి మౌలిక వసతులను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రామసుబ్బ రంగయ్య, మండల పరిషత్ ఎఒ మహాంకాళయ్య, ఇఒఆర్‌డి రామసుబ్బారెడ్డి, ఐకెపి, హౌసింగ్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. **కొండపి :** జగనన్న కాలనీ లబ్ధిదారులు గృహ నిర్మాణాలను వేగవంతంగా నిర్మించుకోవాని స్త్రీ శిశు సంక్షేమశాఖ సంఘం చైర్మన్, కొండపి జడ్‌పిటిసి మారెడ్డి అరుణవెంకటాద్రి రెడ్డి తెలిపారు. మండలంలోని గుర్రపడియా, మూగచింతల గ్రామంలోని జగనన్న కాలనీ లే అవుట్లను మండల ప్రత్యేక అధికారి అన్నపూర్ణతో కలిసి అరుణవెంకటాద్రి శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి గృహ నిర్మాణాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు పి.సింగరావు, ఎంపిడిఒ బ్రహ్మయ్య, హౌసింగ్ ఎఒ పి.భూపతి, ఇఒఆర్‌డి వేణు, ఎపిఎం రాజ్యలక్ష్మి, ఎపిఒ మహాలక్ష్మి, గుర్రపడియా గ్రామ సర్పంచి ఆళ్ల సుజాత, మూగచింతల సర్పంచి పోకూరి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించాలి

మాజీ ఎమ్మెల్యే కందుల

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తున్న కందుల

కనిగిరిలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఉగ్ర

ప్రజాశక్తి-మార్కాపురం

వైసిపి పాలనపై అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారని, వైసిపి ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో గద్దె దించాలని టిడిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. మార్కాపురం మున్సిపాలిటీలోని నాల్గవ వార్డు పరిధిలోని కోనేటి వీధిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ దుర్మార్గాల గురించి ప్రజలకు వివరించారు. ఇసుకతో ప్రజలు ఎలా కష్టపెట్టాడో వివరించారు. పెరిగిన నిత్యావసరాలతో సామాన్యులు ఆర్థిక ఇబ్బందులతో అల్లాడిపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు, టిడిపి ఒంగోలు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి వెంకట సత్యనారాయణ, టిడిపి పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి, పట్టణ ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు, మాజీ జడ్‌పిటిసి కందుల రామిరెడ్డి, నాయకులు ఆలంపల్లి శ్రీనివాసులు, సయ్యద్ గఫార్, ఇవిఎల్.ప్రసాద్ పాల్గొన్నారు. **వెలిగండ్ల :** వైసిపి ప్రభుత్వ దుర్మార్గపు పాలనలో రాష్ట్ర ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని టిడిపి నాయకుడు వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. స్థానిక కార్యాలయంలో టిడిపి కార్యకర్తల విస్తత స్థాయి సమావేశం టిడిపి అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. అనంతరం ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమానికి సబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు కేలం ఇంధ్రభూపాల్‌రెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షుడు కర్నాటి భాస్కర్‌రెడ్డి, మండల కార్యదర్శి కారంపూడి వెంకటేశ్వర్లు, ఎస్‌సి సెల్ నాయకులు గోనా ప్రతాప్, వాణిజ్య విభాగ అధ్యక్షుడు సోమిశెట్టి సుబ్బారావు, గోన వెంకటయ్య, మీనిగా కాశయ్య, బాలకోటయ్య, సందడి మస్తాన్‌రెడ్డి, కేసరి రమణారెడ్డి, గుంటక జయరాంరెడ్డి, ముక్కు వెంకటేశ్వర్‌రెడ్డి, తీట్ల చెన్నలక్ష్మీ, చందా కాశిరెడ్డి, బత్తుల తిరుపతిరెడ్డి పాల్గొన్నారు. **కనిగిరి :** సంక్షేమం పేరుతో వైసిపి ప్రభుత్వం సంక్షోభ పాలన సాగిస్తుందని మాజీ ఎమ్మెల్యే, టిడిపి కనిగిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తెలియజేశారు. మున్సిపాలిటీ పరిధిలోని చింతలపాలెంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలను నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్షుడు నంబుల వెంకటేశ్వర్లు, నాయకులు రాచమళ్ల శ్రీనివాసరెడ్డి, బేరి పుల్లారెడ్డి, తమ్మినేని వెంకటరెడ్డి,షేక్ ఫిరోజ్, షేక్ అహ్మద్, పిచ్చాల శ్రీనివాసరెడ్డి, చింతలపూడి తిరుపాలు, నారాయణ,బుల్లా బాలబాబు పాల్గొన్నారు. **పెద్దదోర్నాల** : వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఎప్పటికి పూర్తి చేస్తారని టిడిపి యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మండల పరిధిలోని కొత్తూరు, గంటవానిపల్లి, యడవల్లి, కడపరాజుపల్లి గ్రామాల్లో ఇదేం ఖర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో తాను అధికారం చేపట్టిన ఆరు నెలలోపే వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి నీళ్లు ఇస్తామని ప్రగల్భాలు పలికినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జునరెడ్డి, నాయకులు మాబు, సుధాకర్‌రెడ్డి,శేషాద్రి, సుబ్బారెడ్డి, మల్లయ్య, ఇస్మాయిల్, బాషా పాల్గొన్నారు. **సంతనూతలపాడు రూరల్ :** మండల పరిధిలోని గ్రామాల్లో ఈ నెల 3 నుంచి 31 వరకూ టిడిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టిడిపి బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి తన్నీరు శ్రీనివాసరావు కోరారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి సంబంధించిన వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబు, తెలుగు యువత అధ్యక్షుడు శ్రీనివాసరావు, టిడిపి మండల పధాన కార్యదర్శి తాటితోటి నరసింహారావు, తెలుగు మహిళా అధ్యక్షురాలు నార్నె మాధవీలత పాల్గొన్నారు. **పామూరు :** మండల పరిధిలోని తూర్పు కోడిగుడ్లపాడు బీసి కాలనీలో టిడిపి ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ జడ్‌పిటిసి బొల్లా మాల్యాద్రిచౌదరి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-దర్శి

గ్రామాల్లో పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న క్లాప్‌మిత్రలకు 12 నెలలు పెండింగ్ వేతనాలు ఇచ్చేంతవరకు ఆందోళన చేపడతామని సిఐటియు దర్శి నియోజకవర్గ కార్యదర్శి తాండవ రంగారావు తెలిపారు. ఎంపిడిఒ కార్యాలయం వద్ద దానయ్య అధ్యక్షతన శుక్రవారమూ ధర్నా నిర్వహించారు. తొలుత పట్టణ వీధులలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు అనంతరం తహశీల్దారు శ్రావణ్‌కుమార్‌కు అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ మడలంలోని గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు 12 నెలలుగా వేతనాలు ఇవ్వలేదని తెలిపారు. దీంతో వారు అనేక కష్టాలకు గురవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ, సిఐటియు నాయకులు ఉప్పు నారాయణ, కెవి. పిచ్చయ్య, సందు వెంకటేశ్వరరావు, ఈమని నాగేశ్వరరావు, యూనియన్ నాయకులు ఇస్మాయిల్, తిరుపతమ్మ, చిన నరసింహ, బాలగురవయ్య, బాలయ్య, చినవెంకటస్వామి, ఆనందరావు, నాంచారయ్య, మరియమ్మ, వీరయ్య, కోటయ్య, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల వేతనాలు చెల్లించాలి : సిఐటియు

ప్రజాశక్తి - పిసిపల్లి

పారిశుధ్య కార్మికులకు తక్షణమే వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం.రమేష్ డిమాండ్ చేశారు. చెరుకూరి ఆశీర్వాదం అధ్యక్షతన పారిశుధ్యకార్మికుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వమే నేరుగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ నిధులతో ముడిపెట్టవద్దన్నారు. కార్మికులకు హెల్త్ అలవెన్స్‌లు ఇవ్వాలన్నారు. పరిశపోగు భాగ్యమ్మ అనే కార్మికురాలికి ఐదేళ్లుగా వేతనాలు చెల్లించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భాగ్యమ్మకు బకాయి వేతనాలు చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో పిసిపల్లి, బట్టుపల్లి గ్రామాల పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

కనిగిరిలో ఈనెల 4న నిర్వహిస్తున్న ఆశావర్కర్ల యూనియన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం.రమేష్ పిలుపునిచ్చారు. కె.లక్ష్మీ కుమారి అధ్యక్షతన మండల ఆశావర్కర్ల యూనియన్ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఆశావర్కర్లపై పని భారం తగ్గించాలన్నారు.

సమస్యల పరిష్కారానికే గడప గడపకూ : ఎమ్మెల్యే

స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

ఎమ్మెల్యే రాంబాబును సన్మానిస్తున్న స్థానికులు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

సమస్యల పరిష్కారానికే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కె. నాగార్జునరెడ్డి తెలిపారు. మండలపరిధిలోని పెద్ద నాగులవరం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడప గడపకూ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే అవకాశం కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలు గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పోరెడ్డి అరుణా చెంచురెడ్డి, జడ్‌పిటిసి నారు బాపన్‌రెడ్డి, సర్పంచి ఓర్సు వీరాబాబు, ఎంపిడిఒ తోట చందన, తహశీల్దారు శ్రీనివాసరావు, వైసిపి నాయకులు ఏడుకొండలు, ఓర్సు బుల్లి, రమణయ్య, సచివాలయ ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

గిద్దలూరు : పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు తెలిపారు.గిద్దలూరు పట్టణంలోని బందెలదొడ్డి సచివాలయం పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వార్డులోని ప్రతి గడపకూ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి గురించి వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఏ సమస్య వచ్చినా, అర్హత ఉండిసంక్షేమ పథకం అందక పోతే తన దృష్టికి తీసుకొస్తే తక్షణమే పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, వైస్ చైర్మన్లు ఆర్‌డి రామకష్ణ, కాతా దీపికా, మాజీ ఎంపీపీ కడప వంశీధర్ రెడ్డి, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కంచర్ల కోటయ్య గౌడ్, కౌన్సిలర్లు సుభాషిణి, లోక్కు రమేష్, వైసిపి నాయకులు పరుచూరి నాగేశ్వర రావు, ఓబులరావు, శీనివాసులు పాల్గొన్నారు.

వివాదాల నివారణకే రీ సర్వే: జేసీ

ప్రజాశక్తి-పంగులూరు

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, రైతుల మధ్య ఎలాంటి వివాదాలు లేకుండా, సామరస్యపూర్వక వాతావరణాన్ని నెలకొల్పేందుకే, భూములు రీ సర్వే చేస్తున్నట్లు బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండలంలోని కోటపాడు గ్రామంలో, జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం కింద, రైతులకు రీ సర్వే అనంతరం తయారుచేసిన కొత్త పాస్ పుస్తకాలను ఇచ్చారు. తహశీల్దారు పద్మావతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులతోపాటు, వైసిపి అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, శాప్ నెట్ చైర్మన్, బాచిన కృష్ణ చైతన్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి శ్రీనివాసులు మాట్లాడుతూ, జిల్లాలో తొమ్మిది లక్షల ఎకరాలకు పైచిలుకుగా పంట పొలాలు ఉండగా, జిల్లాలో ఉన్న 277 రెవెన్యూ గ్రామాల్లో, 87 గ్రామాలు రీసర్వేకు ప్రతిపాదించారు. ప్రస్తుతం 51 రీ సర్వేలు చేస్తున్నట్లు, 27 గ్రామాలు రీ సర్వే పూర్తి చేసుకొని, రైతులకు జగనన్న శాశ్వత భూ హక్కు పత్రాలు ఇస్తున్నట్లు తెలిపారు.

రీ సర్వే అనంతరం కొత్త పాస్‌బుక్‌ను రైతుకు అందజేస్తున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

గట్లు ప్రాతిపదికగా చేసుకొని, భూ సర్వే చేసినట్లు జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. ఈ రీసర్వేలో ఐదు సెంటీమీటర్లు మాత్రమే అలవెన్స్‌గా ఉంచినట్లు చెప్పారు. ఎక్కడ ఎలాంటి అవకతవకలు జరగకుండా రీ సర్వే చేశామని ఆయన తెలిపారు. వైసిపి అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాచిన కృష్ణ చైతన్య మాట్లాడుతూ జిల్లాలో మొట్టమొదటిసారిగా కోటపాడు గ్రామంలో, రీ సర్వే జరగటం చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామంలో మొత్తం 540 మంది రైతులకు, జగనన్న శాశ్వత భూహక్కు పట్టాలు ఇస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాది మార్చి 21 నాటికి రీ సర్వే మొత్తం పూర్తవుతుందని ఆయన తెలిపారు. చీరాల ఆర్డీవో సరోజిని మాట్లాడుతూ, 1906వ సంవత్సరంలో కోటపాడు గ్రామంలో సర్వే చేశారని, 100 ఏళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు సర్వే చేశామని చెప్పారు. ప్రభుత్వం ఎంతో ధైర్యం చేసి ఈ సర్వేకు పూనుకుందని ఆమె అన్నారు. ఈ రీ సర్వేలో ఎక్కడ గట్లు జరపలేదని, గట్టు ఆధారంగానే రీ సర్వే జరిగింది అన్నారు. డ్రోన్ల సహాయంతో ఈ సర్వేను పూర్తి చేశామన్నారు. రైతులకు ఇచ్చే పట్టాల్లో క్యూఆర్ కోడ్ ఉంటుందని, దాన్ని స్కాన్ చేస్తే పూర్తి వివరాలు వస్తాయని ఆమె తెలిపింది. అనంతరం రైతులకు జగనన్న శాశ్వత భూ హక్కు పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు పద్మావతి, జడ్పిటిసి రాయిని ప్రమీల, మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాయిని వెంకట సుబ్బారావు, కోటపాడు గ్రామ మాజీ సర్పంచి గోపాల్ రెడ్డి, వీఆర్వో బుల్లయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, రైతులు, పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు చేయిస్తున్న పంచాయతీ పాలకవర్గం

చావలి రోడ్డులో చెత్త తొలగింపు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండల కేంద్రం భట్టిప్రోలులోని చావలి వెళ్లే మార్గంలో రహదారి వెంట పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని శుక్రవారం గ్రామ సర్పంచ్ దారా రవికిరణ్మయి ఆధ్వర్యంలో జేసిబి ద్వారా శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్తులు పారిశుధ్య కార్మికులకు సహకరించి పంచాయతీ చెత్త వాహనాలను వినియోగించుకోవాలని కోరారు. రహదారుల వెంట చెత్త వేయటం వల్ల దుర్వాసన వెదజల్లుతోందని, తద్వారాప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుర్లే రాంప్రసాద్, ఈఓపిఆర్‌డి చొప్పర శేఖర్ బాబు సిబ్బంది ఉన్నారు.

ఎన్‌పిటిఇఎల్ పరీక్షల్లో బంగారు పతకాలు

ప్రజాశక్తి-వేటపాలెం

ఎన్‌పిటిఇఎల్ నిర్వహించిన పరీక్షలలో సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, చీరాల విద్యార్థులు బంగారు పతకాలను సాధించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు సంయుక్తంగా శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇటీవల ఎన్‌పిటిఇఎల్ నిర్వహించిన జావా ప్రోగ్రామింగ్ పరీక్షలలో బిటెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన మూడో సంవత్సరం చదువుతున్న ఇద్దరు విద్యార్థులు బంగారు పతకాలను మరో 50 మంది విద్యార్థులు సిల్వర్ మెడల్స్ సాధించినట్లు కళాశాల ప్రధాన అధ్యాపకులు మొయిద వేణుగోపాలరావు తెలియజేశారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన మూడో

గోల్డ్ మెడల్స్ సాధించిన సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, టెక్నాలజీ విద్యార్థులు

సంవత్సరం చదువుతున్న ఎస్‌కె జమీర్ బాషా, పి చాణక్య సూర్యనారాయణ, బంగారు పతకాలను సాధించినట్లు సిఎస్ఇ విభాగాధిపతి పి హరిణి తెలియజేశారు. ఈ పరీక్షలలో వివిధ కోర్సులకు సంబంధించి 270 మంది విద్యార్థులు సర్టిఫికెట్లు సాధించినట్లు ఎన్‌పిటిఇఎల్ కన్వీనర్ డాక్టర్ డివి సుకన్య తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

నియామక పత్రాన్ని అందిస్తున్న దృశ్యం

ఏపిఎన్‌జిఒ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-పర్చూరు

ఏపిఎన్‌జిఓ అసోసియేషన్ పర్చూరు తాలూకా కమిటీ ఎన్నిక శుక్రవారం జరిగింది. అధ్యక్షులుగా ఎం సత్యనారాయణ, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా కె కుమారి, ఉపాధ్యక్షులుగా బి సురేంద్రబాబు, జె పద్మావతి, విసిహెచ్ సుబ్బారావు, కార్యదర్శిగా పి సుధాకర్, జాయింట్ సెక్రటరీగా బి ప్రసన్నకుమార్, కె సత్యనారాయణ, ఎస్‌కెఎం రఫీ, టి వసంతవల్లి, కోశాధికారిగా సిహెచ్ ప్రేమ్‌చంద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి సంఘం మాజీ అధ్యక్షులు కెపి దాసు, ప్రకాశం జిల్లా అధ్యక్షులు శరత్‌బాబు, జిల్లా కోశాధికారి శివకుమార్, ఉపాధ్యక్షులు రోజ్‌కుమార్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏడుకొండలు మద్దతు ప్రకటించారు. బాపట్ల జిల్లా ఏపిఆర్ఎస్ఏ ఆర్గనైజింగ్ సెక్రటరీ బిహెచ్ సురేష్, బాపట్ల జిల్లా డివిజన్ అధ్యక్షులు కె నెహ్రూబాబు, ఎలక్షన్ డిటి వాసుదేవరావు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల వాగ్దానంలో సిపిఎస్‌ను రద్దు చేస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత 3 సంవత్సరాలుగా ఒక్క డిఏ కూడా ఇవ్వలేదని వచ్చే సంక్రాంతికైనా డిఏ మంజూరు చేయాలని కోరారు. రాబోయే కాలంలో ఉద్యోగులంతా ఐక్యంగా సమస్యల సాధన కోసం చేసే కృషిలో భాగంగా పర్చూరు తాలూక ఎన్నిక జరిగిందని వివరించారు.

పోటుశాలను ప్రారంభిస్తున్న దాతలు

సింగరకొండలో పోటుశాల ప్రారంభం

ప్రజాశక్తి-అద్దంకి

సింగరకొండ ప్రసన్న ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో శిద్దా పాండురంగారావు, వారి కుమారులచే ఆధునీకరించబడిన పోటు (వంటశాల) భవనం శుక్రవారం ఉదయం ప్రారంభోత్సవం కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో దాతలైన శిద్దా పాండురంగారావు దంపతులు వీరి కుమారులు శిద్దా సురేష్, బాలసుబ్రహ్మణ్యం, అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కృష్ణ చైతన్య ధర్మకర్తల మండలి చైర్మన్ కోట శ్రీనివాస కుమార్ సభ్యులు జమ్మలమడక రమాదేవి, హనుమంతరావు, కుందుర్తి రజనీ రాఘవరెడ్డి, అన్నబత్తిన సీతారామయ్య, పబ్బిశెట్టి శ్రీనివాసరావు, వంకాయల సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



ప్రజలతో రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు

సంక్షేమం దిశగా పరిపాలన: మోపిదేవి

ప్రజాశక్తి-రేపల్లె

రాష్ట్రంలోని ప్రజల సంక్షేమ దిశగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. మండలంలోని నల్లూరిపాలెం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పట్టణాలలో అందే సత్వర పౌరసేవలను గ్రామాలలో సైతం త్వరితగతిన అందేలా సచివాలయాలను ఏర్పాటు చేసి ఆయా గ్రామాలలో పౌరసేవలను ప్రజల చెంతకు చేర్చారన్నారు. గతంలో మాదిరిగా సర్టిఫికెట్లు, ఇతర సేవలకై దూరప్రాంతాలకు పరుగులు పెట్టకుండా గ్రామాలలోనే ప్రభుత్వ సేవలు అందించేందుకు జగనన్న ఈ వ్యవస్థను రూపొందించారన్నారు. రైతు సంక్షేమానికి రైతు భరోసాతో వ్యవసాయానికి పెట్టుబడి సాయం అందించటమే కాకుండా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందిస్తున్నారన్నారు. ప్రతి సచివాలయానికి రూ.20 లక్షల నిధులు అందించి అభివృద్ధి పనులు చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాల ద్వారా అందుతున్న ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించి చాలా మందికి అవగాహన లేదు. అందుకే సచివాలయం పరిధిలో ఉన్న కుటుంబాలను పలకరించేందుకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్దేశించి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాలతో బలహీనుడు, నిస్సహాయుడు దర్జాగా ఉన్నాడని అన్నారు. పేద వారి కోసం అమలు చేస్తున్న పథకాలను, సంబంధిత వర్గాలు వినియోగించుకుని, సమున్నత రీతిలో సమాజంలో తలెత్తుకునే విధంగా బతకాలన్న ఆశయంతో జగన్ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. ప్రతి అధికారి తనకు ఇచ్చిన బాధ్యతలు సమర్థంగా నిర్వహించాలని మోపిదేవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త, బసవయ్య నాగేంద్రమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యలవర్తి వెంకట్రావు, రూరల్ కన్వీనర్ గాదె వెంకయ్య బాబు, గొరిగపూడి అన్నయ్య, వార్డు కౌన్సిలర్ బేతపూడి కిరణ్, సుఖవాసి సతీష్, ఎంపీడీవో మల్లికార్జునరావు పలువురు సర్పంచులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రారంభానికి నోచని మరుగుదొడ్లు

ప్రజాశక్తి-మద్దిపాడు

ప్రజల సౌకర్యార్థం గత ప్రభుత్వ హయాంలో స్థానిక ప్రభుత్వ కార్యాలయాల సముదాయం వద్ద రెండు మరుగుదొడ్లు నిర్మించారు. అయితే అప్పటి నుంచి నేటికీ అవి ప్రారంభానికి నోచలేదు. దీంతో ప్రజలు, అధికారులకు ఇబ్బందులు తప్పడం లేదు. మండల కేంద్రమైన మద్దిపాడులో ఎంపిడిఒ, పిహెచ్‌సి, తహశీల్దారు, పోలీస్ స్టేషన్ల భవనాలు ఒకే చోట నిర్మించారు. ఈ కార్యాలయ వద్దకు మండల పరిధిలోని 22 పంచాయతీలకు చెందిన ప్రజలు వివిధ పనుల నిమిత్తం ప్రతి రోజూ వచ్చి పోతుంటారు. పనుల కోసం గంటల తరబడి వేసి ఉంటారు. ఈ నేపథ్యంలో ప్రజల సౌకర్యార్థం 2018లో అప్పటి టిడిపి ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ కార్యాలయాల సముదాయం వద్ద రెండు మరుగుదొడ్లు నిర్మించారు. ఉపాధి హామీ పథకం నిధుల నుంచి రూ.5 లక్షల వ్యయంతో ఈ మరుగుదొడ్లు నిర్మించారు. అయితే అప్పటి నుంచి ఆ మరుగుదొడ్లను ప్రారంభించలేదు. ఫలితంగా ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరుగుదొడ్లను ప్రారంభించి వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

బహుమతి అందుకుంటున్న పద్మ

ఘనంగా క్రిస్మస్ క్యారెల్స్

ప్రజాశక్తి-చినగంజాం: దేవుని రక్షణ మార్గంలో మానవాళికి సంరక్షణ ఉందని, ఆ మార్గంలో పయనిద్దామని క్యారల్స్ నిర్వాహకుడు మేకల మేషక్‌బాబు అన్నారు. చినగంజాం అంబేద్కర్ నగర్‌లో క్రిస్మస్ పండుగ, క్రిస్మస్ క్యారల్స్ 30వ వార్షికోత్సవం శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సండే స్కూల్ చిన్నారులకు 13 సంవత్సరాల నుంచి క్యారల్స్ కార్యక్రమంలో క్యాండిల్స్, టీ, స్నాక్స్, పండ్లు, విందును దివంగత భారతీయ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు ఉద్యోగి జ్యోతి డేవిడ్ సతీమణి పద్మ ఏర్పాటు చేశారు. పద్మకు క్యారల్స్ నిర్వాహకుడు మేకల మేషక్ బాబు, ఆయన సతీమణి శాంతి, ఓఐసిఎల్ ఏఎం మురళి, ఆయన సతీమణి బొనిగల మనోజ్ఞ మోజేష్‌ల చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేశారు. ఆమె సండేస్కూల్ పిల్లలకు అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సండే స్కూల్ చిన్నారులు, ఉద్యోగుల సంఘం సభ్యులు, అంబేద్కర్ యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

బాల్య వివాహాల

నివారణ అందరి బాధ్యత

అవగాహన ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

బాల్య వివాహాలను నివారించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ తెలిపారు. ఈ దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు తోడు ప్రజలు కూడా తమ వంతు కషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బాల్య వివాహాల నివారణపై ఐసిడిఎస్, డిఆర్‌డిఎ, మెప్మా సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆయన కలెక్టరేట్ వద్ద జెండా ఊపి.. ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి బాలికా కనీసం 12వ తరగతి పూర్తి చేసేలా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటోం దన్నారు. బాల్య వివాహాలు జరుగకుండా సచివాలయ స్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ ఉండేలా మహిళా పోలీసులకు విధులు కేటాయించామన్నారు. క్షేత్రస్థాయిలో సర్పంచి ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీలను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివాహాలతో కలిగే అనర్థాలను ప్రజలకు తెలియజేస్తున్నామని, బాల్య వివాహాల నిషేధ చట్టంపైనా అవగాహన కల్పిస్తున్నామని ప్రకటించారు. బాల్య వివాహాలలో ప్రకాశం జిల్లా రాష్ట్రంలో రెండో స్థానంలో ఉందని, ఈ పరిస్థితిని మార్చేలా చర్యలు చేపట్టామన్నారు. పని ప్రదేశాలలో, ఇళ్లలో మహిళలు లైంగిక హింసకు గురికాకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. లింగ వివక్ష చూపకుండా, బాల్యవివాహాలు చేయకుండా ఆడపిల్లను ఉన్నత చదువులు చదివించాలని తల్లిదండ్రులకు పిలుపు నిచ్చారు. ప్రకాశం జిల్లాను మహిళా సాధికారత జిల్లాగా మార్చడంలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ర్యాలీ అనంతరం చర్చి సెంటర్‌లో మానవహారంగా ఏర్పడి బాల్య వివాహాలను అడ్డుకుంటామని, ఈ దిశగా తమ వంతు పాత్ర పోషిస్తామని ఇందులో పాల్గొన్న వారు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యురాలు బత్తుల పద్మావతి, డిఆర్‌డిఎ పీడీ బి.బాబూరావు, మెప్మా పీడీ టి.రవికుమార్, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

4న డిఎస్‌సి క్వాలిఫైడ్స్ సమావేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

స్థానిక పివిఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో 94-96 డిఎస్‌సి క్వాలిఫైడ్స్ సమావేశం ఈ నెల 4వ తేదీ ఉదయం 10 గంటలకు జరుగుతుందని అధ్యక్ష, కార్యదర్శులు పి.నరసింహారావు, ఐ.భిక్షారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశంలో 94-96 డిఎస్‌సి క్వాలిఫైడ్స్ సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక నిర్ణయిస్తామన్నారు. 94-96 డిఎస్‌సి క్వాలిఫైడ్స్ అందరూ వారి హాల్ టిక్కెట్లు, కాల్ లెటర్లతో సమావేశానికి తప్పక హాజరు కావాలని వారు కోరారు.

బూచేపల్లి ఇంట అఖండ పడిభజన

ప్రజాశక్తి-చీమకుర్తి

ప్రత్యేక పూజల్లో బూచేపల్లి కుటుంబసభ్యులు

జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఆమె కుమారుడు మాజీ ఎమ్మెల్యే బూచే పల్లి శివప్రసాదరెడ్డిల నివాసంలో అఖండ పడిభజన కార్యక్రమం శు క్రవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ పూజా రులు విశ్వేశ్వరశర్మ సారథ్యంలో అయ్యప్ప పడిభజన కార్యక్రమం, విశేష పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. వేలాది మంది అయ్యప్ప భక్తులు, భవాని భక్తులు, శివభక్తుల సమక్షంలో సర్వదీక్షా స్వాములు, కీర్తనలతో స్వామి మహాపూజ ఘనంగా జరిగింది. పడిభజన కార్యక్రమంలో బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి శివప్రసాదరెడ్డి, నందిని దంపతులు, ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకర్‌బాబు, జడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, మున్సిపల్ ఛైర్మన్ చల్లా అంకులు, ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ అఖండ జ్యోతిని వెలిగించి.. భారీ స్థాయిలో అన్నదానం చేశారు.

బహిరంగ ప్రదేశాలలో

మద్యం సేవించే వారిపై కఠినచర్యలు

ఎస్‌పి వకుల్‌జిందాల్

ప్రజాశక్తి-చెరుకుపల్లి

మాట్లాడుతున్న ఎస్‌పి వకుల్‌జిందాల్

బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కఠినచర్యలు తీసుకోవాలని బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ సిబ్బందిని ఆదేశించారు. వార్షిక తనిఖీలలో భాగంగా శుక్రవారం రేపల్లె రూరల్ సర్కిల్ పరిధిలోని చెరుకుపల్లి పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ సందర్శించారు. గ్రామాలలో శాంతిభద్రతల కల్పనలో గ్రామ సచివాలయ మహిళా పోలీసులు భాగస్వాములు కావాలని ఎస్పీ ఆదేశించారు. పెండింగ్ కేసులను ప్రణాళికాబద్ధంగా త్వరితగతిన పూర్తి చేయాలని, దొంగతనాలు నివారించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిబ్బంది ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. స్టేషన్ ఆవరణలోని వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలను పరిశీలించారు. మహిళా పోలీసులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామాలలో సివిల్ భూతగాదాలు వివాదాలు, ఆర్థిక వివాదాలు, నెంబర్ ప్లేట్లు లేని వాహనాల గురించి మరియు చిన్నపిల్లల పట్ల జరిగే నేరాలు గురించి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి.. పై అధికారులకు తెలియజేయాలని మహిళా పోలీసులను ఆదేశించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించారు. రౌడీషీటర్ల స్థితిగతులను పాత నేరస్తుల గురించిన వివరాలను తెలుసుకొని సిబ్బందికి పలు సూచనలు అందజేశారు. అనంతరం స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో రేపల్లె డిఎస్‌పి టి.మురళీకష్ణ, బాపట్ల స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఎ.శ్రీనివాస్, రేపల్లె రూరల్ సీఐ శివశంకర్, చెరుకుపల్లి ఎస్సై డి.వెంకట కొండారెడ్డి, ఎస్‌పి సిసి హరికష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న దామచర్ల

రాష్ట్రంలో దుర్మార్గపు పాలన

- మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు
- 3వ డివిజన్‌లో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి..' కార్యక్రమం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం దుర్మార్గ పాలన కొనసాగిస్తోందని, ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని ఒంగోలు నియోజకవర్గం 3వ డివిజన్ బలరాం కాలనీలో దామచర్ల జనార్ధన్ ప్రారంభించారు. ప్రతి ఇంటికీ వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుని నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో కొఠారి నాగేశ్వరరావు, కామేపల్లి శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షులు పఠాన్ మహమ్మద్ ఖాన్, సముద్రాలు, కొక్కిలిగడ్డ లక్ష్మి, షేక్ ముంతాజ్, షేక్ అరిఫా, మస్తాన్, అభిషేక్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిం చారంటూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సెకండరీ గ్రేడ్ టీచర్‌పై సస్పెన్షన్ వేటు వేస్తూ డీఈవో బి. విజయభాస్కర్ బుధ వారం ఉత్తర్వులు జారీ చేశారు. మార్కాపురం మండల విద్యాశాఖ అధికారి బి.రాందాస్ నాయక్ నుంచి అందిన నివేదిక ప్రకారం.. మార్కాపురం మండలం పెద్దనాగులవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కె.ప్రభాకరరావు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు ఎం.పద్మాబాయి సస్పెండ్ అయ్యారు. పాఠశాలలో అసెంబ్లీ సరిగా నిర్వహించకపోవడం, మధ్యాహ్న భోజనం రికార్డులు సక్రమంగా నిర్వహించకపోవడం, విద్యార్థులు భోజనం చేసే పరిసరాలు అపరిశు భ్రంగా ఉండటం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు ఒకే చోట భోజనం వండటం, వడ్డించడం, ప్రభుత్వ మెనూను పాటించకపోవడం, మధ్యా హ్న భోజన సరుకుల వివరాలు అందుబాటులో లేకపోవడం వంటి లోపాలను మండల విద్యాశాఖాధికారి గుర్తించారు. వీటితో పాటు మండల విద్యాశాఖ అధికారిని ఎదిరించి.. మాట్లాడటం వంటి చర్యల కారణంగా సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఇఫ్కో డెలిగేట్స్ మీటింగ్‌లో వాకా బసివిరెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

డెలిగేట్స్ మీటింగ్‌లో పాల్గొన్న బసివిరెడ్డి

ఇఫ్కో కంపెనీ డెలిగేట్స్ సమావేశంలో ది ఆంధ్రప్రదేశ్ పొగాకు ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య ఒంగోలు అధ్యక్షులు వాకా బసివిరెడ్డి పాల్గొన్నారు. గుజరాత్ రాష్ట్రంలో గత నెల 23 నుంచి 30వ తేదీ వరకు సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాలలో సమాఖ్య ద్వారా సకాలంలో రైతులకు ఎరువులు పంపిణీ చేసిన సందర్భముగా ఇఫ్కో కంపెనీ యాజమాన్యం సమాఖ్య అధ్యక్షులను ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా నుండి వాకా బసివి రెడ్డి, అనంతపురం జిల్లా నుంచి నారాయణ స్వామి, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, ఒడిశా, ఝార్ఖండ్ రాష్ట్రాల నుండి 28 మంది సహకార సొసైటీల అధ్యక్షులు పాల్గొన్నారు.

ఇల్లు ప్రారంభించకుంటే పట్టా వెనక్కి..

కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-కొత్తపట్నం

గృహ నిర్మాణాలను పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

జగనన్న ఇళ్ల నిర్మాణాలు ప్రారం భించకుంటే ఆ ఇళ్లను రద్దు చేసి.. పట్టాలు వెనక్కి తీసుకుంటామని కలె క్టర్ దినేష్‌కుమార్ తెలిపారు. కొత్త పట్నం మండలం, అల్లూరు గ్రామంలో జగనన్న లేఅవుట్లలో లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ఐదు నెలల క్రితం ఇదే లేఅవుట్‌కు వచ్చానని, అప్పటి నుండి ఇప్పటివరకు నిర్మాణాలలో పురోగతి లేకపోవడంతో అసంతప్తి వ్యక్తం చేశారు. వెంటనే ఇల్లు నిర్మించి పురోగతి సాధించాలని అధికారులకు తెలియజేశారు. ఎస్సీ, ఎస్టీల లబ్ధిదారులకు అదనంగా ప్రభుత్వం రూ.50 వేలు ఇస్తుందని, డ్వాక్రా గ్రూపు సభ్యులకు రూ.35 వేల బ్యాంకు ద్వారా ఇప్పిస్తున్నారని, నిర్మాణాలు ప్రారంభించడానికి ఇసుక, ఇనుము, సిమెంటు ప్రభుత్వమే ఇస్తుందని తెలియజేశారు. లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణంపై దష్టి పెట్టి పురోగతి సాధించాలన్నారు. అల్లూరు, కుమ్మరిపాలెం మెయిన్ స్కూల్‌ను సందర్శించారు. విద్యార్థులతో బోధన గురించి తెలుసుకున్నారు. సచివాలయం తనిఖీ చేశారు. సచివాలయం సిబ్బంది ఆఫీసులకు మాత్రమే పరిమితం కాకుండా సమస్యలు ఉన్న చోటకు వెళ్లి పనిచేయాలన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ పేరయ్య, ఒంగోలు ఆర్డీవో విశ్వేశ్వరరావు, కొత్తపట్నం తహశీల్దార్ రమణారావు, ఎంపీడీవో సుజాత, అల్లూరు ఎంపిటిసి శాంతారావు, బాజీ పాల్గొన్నారు.